ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

27-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 297, పేజీలు : 10+4 వెల : 6.50


మరో 17మంది బందీలను విడిచి పెట్టిన హమాస్ 5లో

పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసన

## ఐటిలో అంతర్జాతీయ గుర్తింపునకు చర్యలు

### మూడు ఐటి సిటీల ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యే దిశలో అధికారికంగా కార్యచరణ ముమ్మరం కావాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. ఐటి రంగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు ధీటుగా రాష్ట్రానికి గుర్తింపు తీసుకు వచ్చే నూతన ఐటి పాలసీ అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఐటి రంగంలో విశేషంగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటుగా మంచి సంస్థలు దేశంలో ప్రాజెక్టు స్థాపించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.చాలా సంస్థలు ఇందుకు సంబంధించి రూ.లక్షల పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వృద్ధి చేసేందుకు కార్యచరణ చేపట్టింది.ఐటి రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది.ఈరంగం పట్లఆసక్తిని చూపే విద్యార్థుల కోసం పలు సదుపాయా ≫2

## రాజ్యాంగ స్ఫూర్తితో

# రాష్ట్రంలో సంక్షేమ చర్యలు



ఆదివారం అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం జగన్

**గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థను అందిస్తున్న తొలిరాష్ట్రం ఎపి**

**రాజ్యాంగమే మన సంఘసంస్కర్త: రాజ్యాంగదినోత్సవం సందర్భంగా నివాళులర్పించిన సిఎం జగన్**

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సిఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాద చరిత్రలోనే అత్యంత ఘనమైనది బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు. అందరికి క్రమ శిక్షణను నేర్పే మార్గదర్శి రాజ్యాంగమన్నారు వై(ట్వీటరు)వేదిక చేసిన ట్విట్‌లోను.సీఎంవో ద్వారా విడుదల చేసిన ప్రకటనలో అంబేద్కర్‌ను శ్లాఘించారు. 'భారత రాజ్యాంగం ఎంతో గొప్పది, అందరికి క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్ రాజ్యాంగం' అన్నారు. అందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనేక కులాలు,మతాలతో మిళితమైంది మన దేశమన్నారు. 73ఏళ్ళుగా ఈ రాజ్యాంగం సామాజికవర్గాల చరిత్రను తిరగరాసిందని సీఎం జగన్ అన్నారు. 19వేలకుపైగా వేర్వేరు భాషలు, కులాలు,ప్రాంతాలు కలిగిన దేశానికి రాజ్యాంగం నియామవళి పుస్తకంగా మారిందన్నారు. సామాజిక ప్రతీకగా మన రాజ్యాంగం నిలుస్తోందన్నారు. దేశం మారడటానికి ప్రపంచంతో పోటీ పడటానికి రాజ్యాంగం రచించిన ≫2



ఆదివారం తిరుమలలో ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ నజీర్, సిఎం జగన్

# తిరుమలలో ప్రధాని

## నేటి ఉదయం వెంకన్న దర్శనం

## కొండంతా పోలీసు వలయం

**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. అత్యంత భద్రత నడుమ ఘాట్‌రోడ్డు మార్గంలో పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలోని రచన విశ్రాంతి భవనంలో ఆయన బసచేశారు. రెండురోజుల తిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా చేరుకున్న మోడీ అత్యంత భద్రత వలయంలో స్వామివారి దర్శనం చేసుకోనున్నారు. తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధి గృహాల ప్రాంతం పూర్తిగా కేంద్ర భద్రత సిబ్బంది ఆధీనంలో ఉంది. ఘాట్‌రోడ్లు, తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిథిగృహాల ప్రాంతం,ఆలయం ముందు నిశితంగా తనిఖీలు చేశారు. ఎన్‌ఎస్‌జి ఐజి సురేష్, రాష్ట్ర అదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతిజిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా ≫2

# రాజ్యాంగంతోనే పౌరస్వేచ్ఛకు భద్రత

### 73 యేళ్లలో దేశం ఎంతో పురోగతిని సాధించింది: రాజ్యాంగ దినోత్సవంలో గవర్నర్ నజీర్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.రాజ్యాంగ దినోత్సవం కేవలం రాజ్యాంగ రచనను గుర్తు చేసుకోవడానికి ఉద్దేశించింది మాత్రమే కాదన్నారు,వ్యవస్థీకృత మార్పు, ప్రజలందరి ఐక్యత,రాష్ట్రం, దేశం అభివృద్ధికి నిర్దేశించిందనా న్నరు.విజయవాడ రాజ్‌భవన్‌లో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. గణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థ భారతదేశంలో బలపడటానికి కీలకంగా నిలిచిందన్నారు.పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భీతీగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు.స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు.73 ఏళ్ళ సుదీర్ఘకాలంలో రాష్ట్రంతో సహా దేశం అత్యున్నత రీతిలో అభ్యున్నతిని సాధించిందన్నారు. ప్రజందరి సమానత్వం కోసం,సమతుల్య అభివృద్ధికోసం భారత్ రాజ్యాంగం వేసిన పునాదులు దోహదం చేశాయన్నారు. ≫2

## నేడు పాదలాడ నుంచి మళ్లీ 'యువగళం'

**అమరావతి, నవంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 27నుంచి ప్రారంభం కానుందని పార్టీశ్రేణులు వెల్లడించాయి. వివరాలిలా ఉన్నాయి. 210వ రోజుగా లోకేష్ పాదయాత్ర సోమవారంఉదయం 10.19 గంటలకు రాజోలు నియోజకవర్గం పొదలాడ శుభం గ్రాండ్ నుంచి పాదయాత్ర ప్రారంభంకానుంది. అనంతరం తాటిపాక సెంటర్‌లో బహిరంగ సభలో లోకేష్ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12.35గంటలకు పి.గన్నవరం నియోజ ≫2




జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం రాజ్‌భవన్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాజ్యాంగంతోనే పౌరస్వేచ్ఛకు భద్రత

ప్రపంచదేశాల్లో అగ్రగామిగా భారతదేశం ఎదుగడానికి కచ్చితమైన నేపథ్యం అంబేద్కర్ రాజ్యాంగమే దోహదమన్నారు. రాజ్యాంగం ఒక ప్రామాణిక పత్రమే కాదు, ప్రజాభ్యున్నతి, అసమానతలు లేని వ్యవస్థ నిర్మాణం అన్నారు. ప్రజల హక్కులకు, వారి స్వేచ్ఛకు రాజ్యాంగం భద్రతను కల్పించడంతో పాటు, వారి అన్ని రంగాల్లో అభ్యున్నతిని సాధించేందుకు నిర్దేశించిందన్నారు. ప్రపంచ శాంతి కాముక దేశంగా భారత దేశం ఇతర దేశాలలో దౌత్య సంబంధిలు నెరుపుతుందన్నారు. యుద్ధానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు. రాష్ట్ర ప్రణాళికామండలి వైఎస్ చైర్మన్ మల్లాది విష్ణు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఎజీ ఎస్, శ్రీరామ్, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఏపీ సమాచార కమీషనర్ మహబూబ్ భాషా, విజయవాడ నగర పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 01,691కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,179మంది కోలుకోగా 215 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,297కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,934కి చేరగా, 80,23,356 మంది వరకు కోలుకున్నారు. 1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,711కి చేరింది. అందులో 68,35,518 మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది. అందులో 40, 48, 551మంది కోలుకున్నారు. 40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,749కి చేరింది. అందులో 35, 72,658మంది కోలుకున్నారు. 38,081 మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,502 మందికి కరోనాసోకింది. 21,21,729 మందికోలుకున్నారు. 23,714మంది మరణించారు.

# రాష్ట్రంలో సంక్షేమ చర్యలు

వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగమే మనసంఘం సంస్కర్త అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అంజలి ఘటిస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ళు ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని కొన్ని రాజకీయ వర్గాలు వాదిస్తున్నాయన్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పేద విద్యార్థులకు ఆధునిక విద్య వద్దనే రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్లమాద్యమం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే కొన్ని రాజకీయపక్షాలు ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నయా అంటరానితనం నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ అమలు చేస్తున్నామన్నారు. సంస్కరణల ద్వారా అసమానతలు, అహంకారం, పెత్తందారితనంపై దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసిన ప్రభుత్వం మనదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులు తీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాయాలు, వాలంటీర్ల వ్యవస్థను అమలుచేస్తున్న తొలి రాష్ట్ర ఏపీ అన్నారు. ఏపీ, నామినేటేడ్ పదవులు, పనుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు 50 శాతం ఇస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు. అక్కాచెల్లిమ్మల పేర్లతోనే ఇళ్ళ పట్టాలు ఇస్తున్నామన్నారు. అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలతో తారతమ్యాలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మంత్రి మండలిలో 70శాతం బీసీలు, ఎస్సీ లు. ఎస్టీలు. మైనార్టీలేనన్నారు. శాసన సభా స్పీకరుగా బీసీని, మండలి చైర్మన్‌గా ఎస్సీని, మండలి డిప్యూటీ చైర్మన్‌గా మైనార్టీ వ్యక్తిని నియమించామన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా వర్గాలకు అతీతంగా అభ్యున్నతిని సాధించాలనే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశించిన రీతిలో పేదరిక నిర్మూలనను కీలక లక్ష్యంగా స్వీకరించామన్నారు. ప్రతి కుటుంబానికి ఇళ్ళుఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా మహిళలు, విద్యాసామాజికరంగాల్లో అభ్యున్నతిని సాధించడానికి వీలుగా పలు చర్యలు చేపట్టామన్నారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో మూడేళ్ళ తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయరంగానికి 1.27లక్ష కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. 54 నెలల కాలంలో గ్రామ సచివాల యాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామన్నారు. వైద్యరంగంలో 50వేలకుపైగా అన్ని స్థాయిల ఉద్యోగులను నియమించామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. హకులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు. రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. దేవాలయాల బోర్డుల్లో, నామినేటేడ్ పోస్టుల్లో, నామినేటేడ్ కాంట్రాక్టుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారు కాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి జౌట్‌సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింప చేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు సగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా, సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అతి త్వరలోనే ఆవిష్కరించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాటు తుది దశకు చేరుకుందన్నారు. నేడు ఈ విగ్రహావిష్కరణ జరగాల్సి ఉందని, కొద్దిపాటి పనులు చేయవలసి ఉందన్నారు.



ఆదివారంరాత్రి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు ,కార్యకర్తలు

# మళ్లీ 'యువగళం'

కవర్గంలోకి యాత్ర ప్రవేశించనుంది. నగరంలో గెయిల్, ఓఎన్జీసి బాధితులతో ముఖాముఖీ జరగనుంది. అనంతరం పాశర్లపూడిలో భోజన విరామం, సాయంత్రం 4 గంటలకు పాశర్లపూడి నుంచి పాదయాత్ర కొనసాగనుంది. వరుసగా అప్పనపల్లి సెంటర్‌లో స్థానికులతో సమావేశం, అమలాపురం నియోజకవర్గంలో ప్రవేశం, స్థానికులతో మాటామంతీ, బోడసకుర్రులో మత్స్యకారులతోముఖాముఖీ, పేరూరులో రజక సామాజిక వర్గీలయుతో భేటీ, రాత్రి 7.45కి పేరూరు శివారు విడిది కేంద్రంలో లోకేష్ బసచేయనున్నారు.

**రాజమహేంద్రవరంలో లోకేష్‌కు ఘనస్వాగతం:** లోకేష్‌కు ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కాగా సోమవారం నుంచి లోకేష్ సుదీర్ఘ విరామం తర్వాత తన 'యువగళం' పాదయాత్ర నిర్వహించనున్న సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం నుంచి రాజోలు నియోజకవర్గం పొదలాడనుంచి ఆయనపాదయాత్ర చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం చేరుకున్న ఆయనతో ప్రజానీకంపెద్దఎత్తున స్వాగతంపలికింది. పలువురు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

## తిరుగుబాటు దళంతో త్వరలోనే శాంతి ఒప్పందం: మణిపూర్ సిఎం

**ఇంఫాల్, నవంబరు 26:** జాతుల మధ్య వైరంతో మణిపుర్ అడ్డుడికిపోయిన విషయం తెలిసిందే. స్థానికంగా పరిస్థితులు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదు. ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి ఎన్. బీరేసింగ్ కీలక విషయం వెల్లడించారు. ఇంఫాల్‌లో లోయకు చెందిన ఓ తిరుగుబాటు బృందంతో తమ ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతోందని తెలిపారు. అయితే ఆ గ్రూపు పేరు వెల్లడించలేదు. చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశిస్తున్నామన్నారు. మే 3న మణిపుర్‌లో హింస చెలరేగినప్పటినుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో శాంతి చర్చల గురించి అధికారికంగా ధృవీకరించడం ఇదే మొదటిసారి. నిషేధిత యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌లోని ఒక వర్గంతో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. తమను ఎస్టీల్లో చేర్చాలన్న మైతేయ్‌ల డిమాండ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన గిరిజన సంఘీభావ యాత్ర అనంతరం మణిపుర్‌లో హింసాకాండ మొదలైంది. కొన్ని నెలలపాటు ఇది కొనసాగింది. జాతుల మధ్య పరస్పర దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టడం, ఆయుదాల లూటీ వంటివి చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు 180 మందికిపైగా మరణించారు. అయితే సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలతో ప్రస్తుతం ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మరోవైపు ఆయా హింసాత్మక ఘటనలపై సిబిఐ దర్యాప్తు జరుపుతోంది. మణిపుర్ జనాభాలో మైతేయ్‌లు దాదాపు 53 శాతం ఉన్నారు. వారంతా ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. 40 శాతంగా ఉన్న నాగాలు, కుకీలు ఇతర తెగలు పర్వత ప్రాంతాలకు పరిమితమయ్యారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:26/11/23

| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 982276 | 1st Prize Rs.100000/- 296640 |
| 2nd Prize Rs.7000/- 19434 | 2nd Prize Rs.7000/- 18197 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01566 07399 31594 44861 57517 | 01447 04520 04787 05763 28237 |
| 68972 72946 75547 87245 93498 | 34762 42471 55113 59339 77216 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0299 0362 2756 3518 5214 5303 6741 | 0299 0422 0729 2054 2259 3501 3946 |
| 7483 7894 8554 | 5976 8771 9422 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1448 1519 3389 4216 5041 5062 5234 | 0614 1310 2314 3206 3528 3556 4788 |
| 6863 8473 8955 | 5005 5622 9741 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1520 3191 4828 5752 7030 9084 | 0011 1283 3072 4336 6110 8464 9401 |
| 0099 1528 3245 4927 5761 7072 9114 | 0037 1492 3462 4538 6189 8544 9427 |
| 0110 1631 3438 4935 5817 7161 9237 | 0054 1618 3479 4552 6450 8562 9431 |
| 0290 1785 3539 5002 6013 7443 9240 | 0261 1751 3536 4650 6558 8662 9446 |
| 0310 1787 3622 5066 6049 7544 9334 | 0362 1887 3755 4681 6895 8699 9499 |
| 0476 1956 3713 5109 6124 7791 9453 | 0377 2116 3780 4694 6942 8844 9575 |
| 0505 2144 3722 5116 6189 7793 9455 | 0389 2321 3867 4728 7124 8845 9622 |
| 0532 2195 3760 5172 6436 7797 9658 | 0404 2423 3885 4959 7456 8904 9722 |
| 0580 2653 3804 5183 6516 8019 9922 | 0430 2451 3901 5199 7540 8958 9934 |
| 0608 2681 3827 5249 6556 8028 9935 | 0442 2488 3910 5371 7664 8981 9940 |
| 0780 2805 3884 5301 6692 8635 | 0561 2532 3966 5451 7708 9034 |
| 0801 2815 3981 5306 6720 8740 | 0653 2962 3977 5561 7801 9125 |
| 0907 2825 4120 5404 6890 8769 | 0682 2976 4061 5850 8181 9129 |
| 1335 2937 4331 5546 6925 8822 | 1212 2995 4085 5979 8346 9276 |
| 1503 2943 4571 5550 6950 9050 | 1217 3005 4287 5985 8365 9398 |

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:26/11/23

| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 887799 | 1st Prize Rs.100000/- 564513 |
| 2nd Prize Rs.7000/- 25701 | 2nd Prize Rs.7000/- 19867 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13075 21665 32070 37296 43049 | 14616 19652 25356 26304 48642 |
| 48761 54244 65783 69807 99265 | 50446 53647 54432 60859 76380 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0226 0399 1815 2204 3908 5499 5757 | 0169 1988 2572 2760 3537 3577 3970 |
| 8872 9489 9876 | 6886 8902 9309 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0054 0670 3614 4511 4647 5247 6484 | 0066 2125 2942 2985 4184 5270 6902 |
| 7898 8709 9661 | 7649 7701 8027 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1849 3379 4687 5564 7251 9166 | 0005 0696 2857 4584 6083 6776 8947 |
| 0185 2051 3470 4719 5883 7663 9221 | 0013 0776 2882 4817 6149 7089 8983 |
| 0389 2106 3554 4726 5884 7838 9355 | 0016 0863 3092 4901 6251 7194 9002 |
| 0572 2136 3581 4763 6107 8101 9450 | 0070 0882 3245 5139 6311 7255 9189 |
| 0701 2303 3768 4774 6145 8152 9526 | 0132 1155 3393 5140 6315 7278 9274 |
| 1397 2472 3783 4857 6517 8222 9530 | 0202 1157 3497 5201 6340 7392 9313 |
| 1481 2487 3943 4897 6650 8227 9591 | 0210 1160 3539 5347 6369 7466 9474 |
| 1528 2549 4124 4939 6860 8563 9600 | 0241 1257 3780 5408 6391 7472 9621 |
| 1599 2569 4130 5119 6892 8572 9797 | 0255 1731 3948 5441 6441 7521 9908 |
| 1612 2705 4384 5207 6912 8660 9996 | 0305 1851 4044 5567 6446 7551 9989 |
| 1621 2732 4392 5229 6953 8698 | 0394 1907 4247 5714 6467 7782 |
| 1636 2908 4460 5233 7096 8742 | 0395 1974 4249 5853 6582 7819 |
| 1796 3064 4581 5397 7114 8801 | 0491 2114 4367 5911 6645 7893 |
| 1806 3239 4612 5477 7183 9071 | 0645 2140 4390 5932 6711 8207 |
| 1827 3291 4619 5560 7215 9146 | 0647 2141 4475 6067 6771 8263 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:26/11/23

| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.100000/- 343985 | 1st Prize Rs.50000/- 417452 |
| 2nd Prize Rs.7000/- 72384 | 2nd Prize Rs.7000/- 75844 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07412 09742 20580 56533 57469 | 10870 16329 27266 37372 55138 |
| 74325 81091 87241 91426 99962 | 70467 71484 77049 89794 90464 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0516 2542 3230 4256 4946 5962 6261 | 0013 3475 4082 4523 5524 6552 7831 |
| 6455 7452 7501 | 8991 9451 9778 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0267 0655 1359 4330 4446 6898 7878 | 1077 2409 3814 4089 4439 4488 5324 |
| 8599 9552 9754 | 5644 9462 9589 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1997 2981 4264 6314 8145 9352 | 0017 1048 2813 4225 5829 7722 8916 |
| 0291 2146 3029 4413 6633 8184 9491 | 0095 1180 2856 4384 5904 7851 8949 |
| 0311 2149 3031 4628 6768 8199 9609 | 0119 1488 3016 4582 5907 7870 8994 |
| 0322 2196 3048 4670 6883 8263 9668 | 0181 1629 3069 4622 5957 7928 9013 |
| 0373 2217 3177 4677 7155 8304 9704 | 0250 1656 3328 4637 6123 8150 9154 |
| 0616 2270 3196 4746 7214 8325 9707 | 0251 1673 3395 4655 6325 8152 9270 |
| 0695 2305 3619 5096 7254 8328 9738 | 0351 1677 3397 4903 6560 8178 9435 |
| 0719 2396 3777 5208 7304 8503 9831 | 0354 1860 3399 4958 6608 8394 9480 |
| 0869 2410 3813 5398 7450 8824 9840 | 0391 2114 3425 5065 6676 8556 9548 |
| 0922 2518 4025 5402 7454 9111 9895 | 0503 2212 3482 5181 6721 8583 9593 |
| 0951 2641 4059 5736 7513 9134 | 0609 2237 3596 5289 6954 8647 |
| 1270 2751 4141 5862 7567 9190 | 0650 2306 3650 5332 7034 8661 |
| 1309 2786 4158 5867 7756 9191 | 0751 2386 3750 5535 7364 8751 |
| 1658 2878 4176 6021 7798 9233 | 0852 2666 3857 5640 7633 8764 |
| 1758 2903 4262 6223 8126 9238 | 0980 2703 4151 5659 7676 8902 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:26/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514557 | 1st Prize Rs.50000/- 863692 |
| 2nd Prize Rs.7000/- 62392 | 2nd Prize Rs.7000/- 14243 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01590 23532 24329 25496 27107 | 02453 04327 11016 33532 57040 |
| 86087 88168 88431 95139 97100 | 70332 73905 74526 77153 92714 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1964 3033 3850 4115 5612 5744 5791 | 2486 3053 4262 6170 6393 7870 7927 |
| 8091 9392 9435 | 8707 8766 9025 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2031 3881 4072 4837 6577 6796 7072 | 1459 2458 3562 4672 5214 6020 6050 |
| 8108 8300 8995 | 8331 9014 9099 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1089 3107 5127 6395 7818 9396 | 0027 1658 2985 4410 5887 7791 9346 |
| 0022 1242 3192 5151 6438 7854 9534 | 0275 1698 3020 4590 6280 7841 9403 |
| 0135 1359 3278 5160 6496 7873 9627 | 0312 1737 3070 4601 6328 7939 9443 |
| 0273 1473 3533 5178 6626 8008 9676 | 0417 1842 3234 4604 6376 7990 9488 |
| 0288 1525 3675 5304 6688 8057 9867 | 0419 1870 3330 4695 6557 8363 9510 |
| 0289 1644 3705 5604 6732 8071 9883 | 1025 2041 3376 4853 6707 8391 9547 |
| 0339 1714 3730 5669 6852 8145 9889 | 1030 2079 3458 4910 6721 8502 9625 |
| 0461 1715 4008 5777 6983 8488 9890 | 1125 2085 3525 4954 6740 8517 9635 |
| 0506 1718 4200 5876 7025 8527 9903 | 1151 2278 3845 4974 6814 8526 9688 |
| 0555 1753 4412 5913 7102 8560 9972 | 1199 2385 4113 5118 7118 8587 9904 |
| 0637 2027 4547 6096 7178 8605 | 1202 2440 4249 5163 7119 8720 |
| 0781 2275 4599 6214 7211 8707 | 1203 2503 4254 5321 7484 8758 |
| 1019 2287 4868 6241 7217 8939 | 1259 2624 4263 5484 7527 8896 |
| 1028 2672 4932 6258 7231 9063 | 1416 2852 4291 5694 7609 9095 |
| 1035 3002 5068 6270 7435 9375 | 1526 2892 4409 5757 7742 9203 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:26/11/23

| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.50000/- 764837 | 1st Prize Rs.50000/- 942448 |
| 2nd Prize Rs.7000/- 52651 | 2nd Prize Rs.7000/- 68329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 40171 41293 44407 44670 45511 | 00729 13238 39200 42110 56198 |
| 54962 63366 86881 87047 88849 | 70355 77019 90920 99434 99788 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0843 1759 2272 5184 5786 5999 6187 | 1069 4050 4227 4700 6056 6356 7340 |
| 7154 9174 9627 | 7382 8561 8705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0213 0736 3040 3351 4321 5493 6171 | 2254 2824 2935 5032 5321 7888 7973 |
| 6197 7344 8350 | 8475 9312 9623 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 0924 3078 4655 5391 7173 9168 | 0004 1043 2487 4058 5773 6860 9025 |
| 0093 0961 3325 4714 5416 7311 9268 | 0055 1082 2553 4192 5819 6977 9050 |
| 0239 1360 3341 4724 5464 7401 9328 | 0062 1254 2589 4323 5825 7172 9111 |
| 0251 1367 3418 4736 5707 7467 9486 | 0075 1269 2707 4347 6005 7773 9114 |
| 0276 1658 3602 4773 5776 7517 9648 | 0162 1292 2931 4379 6142 7798 9217 |
| 0333 2247 3667 4810 5837 7576 9657 | 0204 1348 2984 4591 6182 7880 9563 |
| 0385 2271 3966 4830 5899 7632 9793 | 0245 1636 3066 4621 6193 8182 9671 |
| 0392 2453 4151 4844 6168 7718 9828 | 0364 1996 3266 4661 6214 8278 9702 |
| 0402 2578 4210 4891 6238 7906 9835 | 0419 2031 3285 4712 6268 8308 9743 |
| 0491 2609 4234 5052 6261 7994 9986 | 0562 2084 3297 4727 6447 8331 9756 |
| 0528 2742 4254 5290 6447 8231 | 0703 2227 3474 4840 6547 8533 |
| 0544 2752 4323 5314 6455 8234 | 0733 2350 3616 5069 6660 8748 |
| 0632 2760 4348 5361 6829 8487 | 0875 2352 3981 5184 6727 8869 |
| 0679 3037 4392 5375 7017 8517 | 0995 2449 4001 5373 6788 8889 |
| 0692 3070 4418 5386 7060 8691 | 1003 2467 4053 5475 6810 9010 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:26/11/23

| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 153449 | 1st Prize Rs.50000/- 241682 |
| 2nd Prize Rs.7000/- 18949 | 2nd Prize Rs.7000/- 74472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18641 29808 31536 42523 53754 | 17206 17894 28405 39913 41950 |
| 64716 75344 75942 86727 97381 | 52632 63636 74868 85433 96201 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1638 2143 2224 3275 3638 5743 6470 | 2102 2391 2520 2604 2832 4524 5641 |
| 6589 6866 7349 | 8496 9125 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1182 1660 2244 2281 2930 3271 4896 | 0031 0976 1528 3360 3559 3780 5193 |
| 6771 8076 8252 | 5199 7607 8000 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1217 2436 3694 4946 6233 8379 | 0007 1216 3138 5552 6773 7781 9046 |
| 0286 1278 2457 3780 5126 6367 8386 | 0158 1508 3210 5589 6785 7820 9071 |
| 0384 1293 2527 3786 5197 6823 8606 | 0160 1541 3305 5613 6913 8118 9126 |
| 0408 1419 2852 3841 5232 6841 9006 | 0270 1553 3414 5615 6917 8129 9341 |
| 0434 1604 2864 3983 5273 6970 9019 | 0285 1660 3525 5780 7006 8215 9349 |
| 0470 1661 2924 4153 5556 7090 9186 | 0369 1897 3590 6084 7046 8230 9447 |
| 0497 1699 2982 4167 5639 7156 9253 | 0392 2113 3763 6129 7243 8454 9597 |
| 0656 1766 2993 4220 5681 7496 9364 | 0448 2379 4668 6198 7354 8457 9669 |
| 0743 1770 3095 4345 5848 7619 9683 | 0620 2606 4748 6205 7395 8458 9682 |
| 0934 1784 3182 4624 5852 7641 9811 | 0709 2638 4814 6432 7409 8459 9801 |
| 0991 1839 3190 4638 5953 7649 | 0754 2671 4909 6437 7414 8541 |
| 1041 1992 3220 4731 5982 7904 | 0866 2682 5026 6507 7614 8738 |
| 1087 2007 3593 4767 6101 7932 | 0897 2687 5343 6532 7632 8751 |
| 1132 2058 3648 4869 6124 7976 | 0974 2904 5370 6587 7642 8897 |
| 1212 2081 3671 4913 6165 8121 | 1183 3103 5504 6593 7676 8986 |

# తిరుమలలో ప్రధాని

రెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. తిరుమలకు చేరుకున్న ప్రధాని మోదీకి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. నేటి ఉదయం 8గంటలకు ఆలయం వద్దకు చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. కాగా ఆదివారం రాత్రి 7.30గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకున్న ప్రధాని మోదీకి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర గవర్నర్ జస్టీస్ నజీర్ ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు సాదర స్వాగతం పలికారు.

## ఎన్ఎస్‌జి వలయంలో తిరుమల ఆలయం

భారత ప్రధాని నరేంద్రమోదీ తిరుమల రాకకు ముందే ఏడుకొండలు పూర్తిగా ఎన్ఎస్‌జి కమాండోల ఆధీనంలో ఉంది. ముఖ్యంగా ఆదివారం రాత్రి ఆలస్యంగా తిరుమలకు చేరుకున్న ప్రధాని నరేంద్రమోదీ బసచేసే పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలోని రచన అతిధిగృహం పరిసరాల్లో పూర్తిగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆదివారం సాయంత్రం నుండి అటువైపు ఎవరినీ రానీయడంలేదు. నేటి ఉదయం అతిధిగృహంనుండి శ్రీవారి ఆలయం చేరుకోవడానికి కూడా ఆదివారం మధ్యాహ్నం నుండే ఆలయం పరిసరాలు పూర్తిగా కేంద్ర బలగాలు భద్రతలోకి తీసుకున్నారు. ఆలయం ముందు వరదనీరు ప్రవహించే మ్యాన్‌హోల్‌ను కూడా కేంద్ర రక్షణ దళాలు మరింత క్షుణ్ణంగా బాంబు డిస్పోజల్ టీమ్‌తో తనిఖీ చేయడం మరీ విశేషం. ప్రధాని మోదీ రాకముందే ఆయన పర్యటన పూర్తిగా భద్రతా బలగాల కనుసైగల్లోనే జరుగుతోంది. నేటి ఉదయం 7.30గంటలకు అతిధిగృహం వద్దనుండి వైభవోత్సవమండపం చేరుకుని, క్షేత్ర సాంప్రదాయం ప్రకారం తొలుత వరాహస్వామిని, అనంతరం వెంకన్న ఆలయం మహాద్వారం వద్దకు విచ్చేస్తారు. ఆలయంలోపలకు చేరుకుని మూలవిరాట్టును దర్శించుకోనున్నారు. ఈ ప్రాంతాల్లో కొన్ని గంటల ముందుగానే ఎవరినీ అనుమతించరు.

ఇప్పటికే కేంద్ర రక్షణ బలగాలు ఎవరు, ఎంతమంది ప్రధాని పర్యటనలో ఉండాలనే విషయాలపై స్పష్టంగా ఆదేశాలిచ్చారు.

దీంతో ఇప్పటికే తిరుమలలో రాష్ట్ర గవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్, టిటిడి ఛైర్మన్ భూమనకరుణాకర్‌రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు, రాష్ట్రమంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపిలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్ ,పోలీసుబలగాలు, ఆక్టోపస్, ఎన్ఎస్‌జి కమాండోలు వలయంలో తిరుమల మారింది.

# ఐటిలో అంతర్జాతీయ గుర్తింపునకు చర్యలు

లు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ప్రభుత్వం రాష్ట్రంలో సీఎం జగన్మోహనరెడ్డి చొరవతో మూడు ఐటి సిటీలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా విశాఖపట్టణం, తిరుపతిలతో పాటుగా ఏపీ పరిధిలో బెంగుళూరుకు సమీపంలో ఐటి సిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. అవసరమైన భూసేకరణ, ఆయా ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేస్తున్నారు. ఈ విషయంలో సీఎం జగన్ తరచు సంబంధిత అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రంలో గ్రామం, పట్టణం, నగరం అనేది లేకుండా మొత్తంగా ఐటి రంగ పరంగా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని భావిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై మార్కెటింగ్ పై అవగాహన పెరుగుతుందన్నారు. రైతు ఏ పంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి, సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు. కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీలో రోబోటిక్, ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలాజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తూ ఐటీ కాన్సెప్‌సిటీలు ఏర్పాటు చేస్తున్న చోట్ల స్థలసేకరణ జరగాలన్నారు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీయూనివర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పౌర్ణమి మ.2.46, కృత్తిక మ.1.35,
వ.తె.5.32-7.08,దు.మ.12.11-1.02,
2)మ.2.31-3.16, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.20-10.10
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొంతమంది వ్యక్తులతో కలవడం ఇష్టంలేక ప్రయోజనాలను వదులుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి.

**మిథునం :** సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. వైద్య విధానంలో మార్పులు చేస్తారు.

**కర్కాటకం :** ప్రత్యర్థులకు మీ శక్తి సామర్థ్యాలే జవాబు అవుతాయి. క్రయవిక్రయాలను సాగిస్తారు.

**సింహం :** బంధువర్గానికి సంబంధించిన కొన్ని వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తారు.

**కన్య :** ఫలితాలను కూడా అదేవిధంగా సాధిస్తారు. ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు. కీలక విషయాలలో ఓర్పును కనబరచండి.

**వృశ్చికం :** ధనమే అన్నింటికి మూలమని నమ్ముతారు, ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు :** సంతాన యోగక్షేమాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** ఒకానొక ముఖ్యమైన కార్యక్రమం వాయిదా పడుతుంది. ఆశించిన ధనసహాయం లభిస్తుంది.

**కుంభం :** మేనేజ్‌మెంట్ రంగంలోని వారికి అనుకూలం. ప్రయాణ సూచన. బహుమతులను అందుకుంటారు.

**మీనం :** నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి అనుకూలం. చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జ్వాలాతోరణంకు సంకల్పం ప్రత్యేకపూజలు

## -హాజరైన ఛైర్మన్, ఇఓ



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జ్వాలా తోరణం కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిఏడాది ఆలయంలో చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొన్ని తమిళ సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తిరుణ్ణావమలైలో పౌర్ణమి సందర్భంగా అగ్నితో అభిషేకించటం ఆనవాయితి. ఈ ఆనవాయితి శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా తరాల నుంచి నిర్వహిస్తున్నారు. రెండేళ్ళుగా కోవిడ్ కారణంగా ఒక ఏడాది బురివి తుపానుతో మరో ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని ఏకాంతంగా నిర్వహించారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కెయస్.రామారావుల సారధ్యంలో ఆలయ పురోహితులు అర్ధగిరిశర్మ, అలంకార గురుకుల్ రాజేష్ గురుకుల్‌లు వేద పండితుల శాస్త్రోక్తంగా వేదపండితులు మంత్రోచ్చారణల మద్య జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించే తాటిచెట్టుకు భక్తిశ్రద్ధలతో సంకల్పం చేశారు. ఉదయం నుంచి జ్వాలాతోరణం నిర్వహించే తాటిచెట్టుకు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. **బాలదీపాల ఊరేగింపు:** సంప్రదాయబబద్ధంగా వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా అర్చకులు, ఆలయ పౌరోహితుల సారధ్యంలో బాలదీపాలను వెలిగించి చొక్కాణి చెట్టును తగులు బెట్టారు. శివయ్యను అగ్నితో పూజించే విధానాల్లో ఇదొకటి. అయితే చొక్కాణి ఉత్సవానికి స్థానిక భక్తులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. తాటిచెట్టుకు తాటిమట్టలు కట్టి చివరన దీపం ఏర్పాటు చేసి తగుల బెట్టడం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఓ పరిచారకుడు దీపాన్ని చెట్టుపై ప్రతిష్టించారు. తరువాత తాటి మట్టలను కాల్చారు. జ్వాలాతోరణం కాల్చిన తర్వాత ఈ కర్రలను తీసుకునేందుకు భక్తులు ఎగబడడంతో సెక్యూరిటీ సిబ్బంది కట్టుదిట్టం చేయలేకపోయారు.

# విజయసాయికి అయన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు.. వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ట్వీట్టర్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'సాయి రెడ్డి. టిడిపి తెలంగాణలో పోటీ చేయటం లేదు అని ప్రకటించిందన్నారు.. టిడిపి సానుభూతి పరుల ఓట్లు కావాలి అనుకున్న అన్ని పార్టీ నాయకులు చంద్రబాబు అక్రమం అరెస్టును ఖండిస్తె కండువా కప్పుకుని మరీ ప్రచారం చేస్తున్నారన్నారు. మీ దొంగ నాయకుడలా చెల్లితో ఒక పార్టీ పెట్టించి, కాంగ్రెస్‌కు మద్దతు తెలిపే చీకటి రాజకీయం తామెప్పుడూ చేయం అని అన్నారు.. మద్దతు ఇవ్వాలి అనుకుంటే డైరెక్టుగానే ఇస్తాం అని తెలిపారు. మీలా అందితే జుట్టు, అందకపోతే కాళ్లు మా సిద్ధాంతం కాదని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## కొండలరాయుడికి నేతిదీపాల వెలుగులు

### - వేడుకగా కార్తీకదీపోత్సవం



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ...పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెంత ఆలయ అర్చకులు నేతిదీపాలను సాంప్రదాయంగా వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో పౌర్ణమిన కార్తీకదీపోత్సవ శోభ దేదీప్యమానంగా కొండంతా వెలుగులనిస్తుంది. ఆదివారం రాత్రి కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వెలిగించారు. కొత్త మూకుళ్ళలో(ఓడు) నేతిని నింపి దీపాలు వెలిగించి,శాస్త్రోక్తంగా ఛత్రచామర,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలను తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఃలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథమ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.




# కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

## - మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 26ప్రభాతవార్త** ఽంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ ఽంకల్ప్ యాత్ర కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని కోటపాలేం, కొచ్చెర్ల గ్రామాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న 17పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరికీ మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఈ పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు డిసెంబరు 12వరకు రోజుకు రెండు పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జెడ్పీ సిఈఓ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఎనిమిది ఐసిఈ వ్యాన్లను ఏర్పాటు చేశారని, ఈ వ్యాన్లు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పథకాలపై ప్రచారం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడీ విద్యాసాగర్, డెప్యూటీ జిల్లా వైద్యాధికారి ఎమ్ అనురాధ, రణస్థలం మండల ప్రత్యేకాధికారి బి దుర్గారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్‌వి రమణమూర్తి, సిడిపిఓ ఝాన్సీ, ఎపిఎమ్ వెంకట రత్నం, పాతర్లపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి కృష్ణ చైతన్య, కోటపాలేం సర్పంచ్ గొర్లె జగదీశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నియంత సర్కార్‌కు రాజ్యాంగ దినోత్సవం జరుపుకునే హక్కులేదు: నారాలోకేష్

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజస్వామ్యాన్ని ఖూనీచేసి, బిఆర్‌అంబేద్కర్‌రాసిన రాజ్యాంగాన్ని ధిక్కరించి, తన తాత రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్న జగన్ అనే నియంత సర్కార్‌కు రాజ్యాంగ దినోత్సవం జరుపుకునే హక్కు లేదని టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. నిలదీస్తే నిర్బంధం, సర్కారు అవినీతి అరాచకాలను ప్రశ్నిస్తే ప్రాణాలు తీసిన జగన్ ఆటవిక పాలనను అంతమొందించేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు.. జగన్ నేర క్రూరపాలనకుబలైన వారిందరికీ కన్నీటి నివాళులు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్న మహానుభావులు , ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. వైకాపా నేతల భూదాహం యువ వైద్యుడిని బలితీసుకుందని లోకేష్ దుయ్యబట్టారు. వైకాపా మాజీ మంత్రి కురసాల కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ భూదందాలు, దౌర్జన్యాలు భరించలేక కాకినాడకు చెందిన యువ వైద్యుడు నున్న శ్రీకిరణ్ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని లోకేష్ పేర్కొన్నారు.. శ్రీకిరణ్‌కు చెందిన ఐదు ఎకరాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా, ఒరిజినల్ డాక్యుమెంట్లు తనవద్దే ఉంచుకున్న వైకాపా నేత కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ వేధిస్తుండటం వల్లే యువడాక్టర్ బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. ఇదిముమ్మాటికీ వైకాపా భూబకాసురులు చేసి హత్య అన్నారు.. శ్రీకిరణ్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రాణాలు తీసుకోవటం ఈ సమస్యకి పరిష్కారం కాదన్నారు.. బాధితులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా దందాలు, కబ్జాలను ఎదిరించాలన్నారు.. అపుడే ఈ వైకాపా సైకోలు తోకముడుస్తాయన్నారు.

# అందరికీ శుభాలు కలగాలి

## - శ్రీవారి దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు అన్నీ శుభాలు కలిగించాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. ప్రజలు దైవనామస్మరణతోనే మంచి జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి కుటుంబం, రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమ్యంరెడ్డి, కేంద్రమంత్రి వీరేంద్రకుమార్, సినీ డైరెక్టర్ శ్రీధర్ ఓదెలా తదితరులు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు.

మూలవిరాట్టు దర్శనం అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుపతి అభివృద్ధికి కృతనిశ్చయం

## - భూపిరాట్టిమార్గం ప్రారంభించిన జీయర్‌స్వాములు

**తిరుపతి,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అభివృద్ధిచేయడమే ఆశయంగా తీసుకుని పనిచేస్తున్నామని, ప్రజాభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేప్రసక్తేలేదని టిటిడి ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. తిరుపతి నగరంలోని తిలకరోడ్డు నుండి జబ్బార్‌లేఔట్ కూడలి మీదుగా నూతనంగా నిర్మించిన భూపిరాట్టి మార్గాన్ని ఆదివారం ఉదయం టిటిడి పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామితో కలసి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. రామానుజాచార్యుల తల్లి భూపిరాట్టి పేరుపై నూతన రహదారిని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతి అభివృద్ధికి పాటుపడుతున్న తమపై ఎన్ని విర్శలు చేసినా వెనుకడుగు వేయమని, దేశంలోనే తిరుపతి ఖ్యాతినిమరింత విస్తరించేందుకు శ్రమిస్తూనే ఉంటామన్నారు. తిరుపతి ప్రజల అభివృద్ధే ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉపమేయర్లుముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్ ఉదయ్‌వంశీ, వైసిపి నాయకులు, నగరపాలకసంస్థ అధికారులు పాల్గొన్నారు.

# ప్రీపెయిడ్ ట్యాక్సీలకు గ్రహణం!

## డ్రైవర్ల దోపిడీ నుండి భక్తులను దేవుడే కాపాడాలి



**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంతదూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లుభక్తులు 'ఽడయల్ యువర్ ఇఓ"కు ఫిర్యాదు చేశారు. నిర్ణీత ఛార్జీలు వసూలుచేసేలా, ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేలా టిటిడి, తిరుపతి జిల్లా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఆరునెలల నుండి తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీయజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండిపోయారనేది వాదన వినిపిస్తోంది. తిరుమలకు దేశవిదేశాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్ళలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఓ , పద్మావతి విచారణకార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఓ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందురోడ్డుపై నుండి సిఆర్ఓ, పిఎసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే 300రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చుయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**-ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు!:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు.

ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి.

దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమల కొండపై 'ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు. ఇప్పటికే తిరుపతి నగరంలో తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద 'ప్రీపెయిడ్ ట్యాక్సీ"స్టాండ్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విదితమే.

# 79 రోజుల విరామం తర్వాత నేటి నుంచి 'యువగళం'

## - ఇప్పటికే 2,852.4 కి.మీ సాగిన పాదయాత్ర

## - పలుచోట్ల ముఖాముఖి సమావేశాలు

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రారంభం కానుంది.. ప్రజా సమస్యలను తెలుసుకోవటం, ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఎలుగెత్తుతూ లోకేష్ చేపట్టిన యాత్ర టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు, జైలుకు పంపటంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9న కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద లోకేష్‌తన పాత్రయాత్రకు విరామం ప్రకటించిన సంగతి విదితమే. అనంతరం ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తూనే లోకేష్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ, జాతీయ మీడియాలో తన గళాన్ని విన్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలోని పరిస్థితులపై ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తమ అధినేతను అక్రమంగా అరెస్టుచేసి జైలుపాలుచేసిందన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌మంజూరు కావటంతో మరోవైపు చంద్రబాబు కూడ త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సంసిద్ధులవుతున్నారని పార్టీవర్గాల సమాచారం.. తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన లోకేష్, అడ్డంకులను అధిగమించి ఈనెల 27వ తేదీ నుంచి గతంలో ఆయన పాదయాత్ర నిలుపదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి



'యువగళం'ను పున:ప్రారంభించాలని నిర్ణయించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్‌చేస్తూ కొనసాగనున్న యువగళం పాదయాత్ర తుని మీదుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశించనుంది.. కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి జనవరి 27న ప్రారంభమైన యువగళం 208 రోజులపాటు కొనసాగి, 2,852.4 కి.మీ. మేర పూర్తిచేసుకుంది... ఇప్పటి వరకు 9 ఉమ్మడి జిల్లాల్లో 84 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింది.. 208 రోజులపాటు సాగినయాత్రలో లోకేష్‌కు 4వేలకు పైగా వినతిపత్రాలు అందాయి.. లక్షలాది ప్రజలు నేరుగా కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు. అంతేకాదు కోటి మంది ప్రజలు ఆయనతో కనెక్ట్ అవ్వటం విశేషం. చిత్తూరు జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా వరకు సాగిన యాత్రలో ప్రజలుదారిపొడవునా ఆయన నీరాజనాలు పలికారు.. విజయవాడ సిటీలో స్వచ్ఛందంగా తరలివచ్చి తెల్లవారుజామున 3.30 వరకు ఆయన రాకకోసం ఎదురుచూసిన వైనం తెలిసిందే..మరోవైపు రాయలసీమలో ఈ యాత్ర ఒకింత చరిత్ర సృష్టించింది..ఇక్కడ 124 రోజలపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ పాదయాత్ర పూర్తిచేశారు. తెదేపా అధికారంలోకివచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏం చేస్తామనేది స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను ఆశీర్వదించాలని లోకేష్ ప్రజలనుకోరారు.. పాదయాత్ర కొనసాగుతున్న తరుణంలోనే ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాలతో లోకేష్ ముఖాముఖీ సమావేశాలు నిర్వహించారు.. ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై ఆయన లోతైన అధ్యయనం చేస్తూ, అధికారంలోకి వచ్చాక తాము ఏం చేయబోతున్నామనే విషయాన్ని స్పష్టం చేయనున్నారు. అంతేకాదు ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నారు. తనయాత్రలో సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వంద కిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ, ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు.



# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విచ్చేయనున్న మిజోరం గవర్నర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 26, ప్రభాతవార్త** రాజమహేంద్రవరంలో జనవరి 2024లో జరిగే అంతర్జాతీయ తెలుగు మహా సభలకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు విచ్చేయనున్నారని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు.గవర్నర్ కంభంపాటిని విశాఖపట్నంలో ప్రత్యేకంగా కలిసి తెలుగు మహాసభలకు రావాలని ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్,చైతన్య విద్యా సంస్థల చైర్మన్ చైతన్యరాజులు తెలిపారు.జనవరి 6న జరిగే కృతజ్ఞతాంజలి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి తెలుగు మహాసభలకు సహకరించిన వదాన్యులను,కళాకారులను సత్కరించి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగనంలో సారస్వత పరిషత్ సంస్థ,చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో 5,6,7 జనవరి 2024లో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభల ద్వారా ఆంధ్రమేవ జయతే అనే నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు.

# అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు రాష్ట్రంలో పేదలకు అందడం లేదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగం ఎంత చెడ్డదైనా,, పాలకుడు మంచివాడైతే అది మంచి ఫలితాలు ఇస్తుందని, రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలకుడు చెడ్డవాడైతే అది చెడ్డ ఫలితాలను ఇస్తుందని డాక్టర్ అంబేద్కర్ ఆనాడేచెప్పారని ఈ మాట విటుంటే జగన్ లాంటి దుర్మార్గులు ఉంటారని నాడే అంబేద్కర్ ఊహించి ఉంటారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలని ప్రతి వ్యక్తి కుల,మత బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల కల్పించాలని నాడు అంబేద్కర్ తలచారని, నాడు అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగ ఫలాలు నేడు రాష్ట్రంలో నేడు రాష్ట్రంలో కాలరాయబడుతున్నాయన్నారు.. దళిత, గిరిజులపై దాడులు అరిక్టాలని నాడు తెదేపా ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి అనేక రక్షణ చర్యలకు చట్టాలు తీసుకొచ్చిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పేదలకు అంబేద్కర్ ఫలాలు అందకపోవటమే కాకుండా వారిపై దుర్మార్గమైన దమనకాండ కొనసాగుతోందన్నారు. వైకాపా పాలనలో 28 మంది ఎస్సీలను పొట్టనపెట్టుకున్నారన్నారు. భారత రాజ్యాంగం రాష్ట్రంలో అమలు జరగాలంటే , హరిజన, గిరిజన, బడుగు వర్గాలు ఈ రాష్ట్రంలో తలెత్తుకు తిరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని అధికారం నుంచి దింపాలన్నారు. తెదేపా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ను త్రికరణశుద్ధిగా అమలు చేస్తే దాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను సైతం లాక్కున్నారన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే పేదల పార్టీ అయిన తెదేపా అధికారంలోకి రావాలన్నారు. తెదేపా నేత వర్ల రామయ్య మాట్లాడుతూ, ప్రపంచదేశాలన్నింటిలోభారత రాజ్యాంగం అత్యుత్తమమైందన్నారు. తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్‌రాజు మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి కాలరాస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, తెదేపా అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు అఃల్, గొట్టిముక్కల కోటేశ్వరరావు, రాష్ట్రపార్టీ కార్యదర్శి దేవతోటి నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారు నాయక్ పాల్గొన్నారు.

వార్త

గొడ్డలివేటు నరికిన చెట్టు చిగురిస్తుంది. అయితే మాటలచేత చెడిన పని మాత్రం చక్కబడదు.

-విదురనీతి

# అవినీతికి కళ్లెం.. మాటల్లోనే!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పాలకులు ఎన్నోసార్లు హెచ్చరికలు జారీ చేశారు. పదేపదే ప్రకటనలు గుప్పించారు. ఆమాటకొస్తే దేశ వ్యాప్తంగా కూడా అవినీతి మామూలు స్థాయిలో లేదు. అవినీతి ఏ రూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని కేంద్ర పెద్దలుకూడా ఎన్నోసార్లు వక్కాణించారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి మాటల వరకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్య హస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహాతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు, తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వ్యూహాలతో వెలికి తీయగలుగుతున్నారు. కానీ మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలుకొందరు ఇలా అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతే ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తుంది. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి అందరికి తెలిసిందే. ముఖ్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో పోలీసుల ధాటికి ద్విచక్రదారులు ఎగువ మధ్య తరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నెలనెలా ఎవరెవ్వరు ఎంత మామూలు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖలతో ఈ అవినీతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నత స్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరి అధికారులను, మరికొందరు ఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకుప్రోత్సహిస్తుంది. దిగజారుతున్న ఈ మానవతా విలువల పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌన రోదనగా మిగిలిపోతున్నది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలను పెంచుకుంటూ పోతున్నారనే తప్ప అక్కడ సమర్థులు, అంకిత భావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్ల జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ పథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్లు అందుకుంటున్నారు. చివరకు దళితులకు ఇస్తున్న దళితబంధు పథకంలో కూడా కమిషన్ల కోసం కక్కుర్తిపడ్డారంటే ఏమనుకోవాలి? దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండఉంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమకుఎలాంటి ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈ లంచగొండి అధికారుల్లో పెరిగిపోతున్నది. తెలుగురాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రంగా చెప్పుకున్నా ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. ఉద్యోగులకు నెలనెలా ఇచ్చేజీతాలు చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే లక్షలాది కోట్ల అప్పులు చేశారు. వడ్డీరూపేణ యేటా వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాది రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నుల రూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల రూపాయలు వసూలు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

ప్రకృతివలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

## ప్రజావాక్కు



### ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కు!

తెలంగాణలో రాష్ట్రంలో మరోవారంలో జరగబోయే ఎన్నికల యజ్ఞంలో ప్రత్యక్షంగా విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కును కల్పించడంలో రాష్ట్రవ్యాప్తంగా అయోమయం నెలకొంది. రాష్ట్ర ఎన్నికలఅధికారులు స్పష్టమైన విధి విధానాలు నిర్దేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ఉద్యోగులకు బ్యాలెట్ ఎవరు ఎక్కడ ఇస్తారు. ఆ బ్యాలెట్ ఏ తేదీ వరకు వినియోగించవచ్చు అనే అంశం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలి. సాధారణ పౌరులకు ఇచ్చే ప్రాధాన్యత మేధావి వర్గంగా, ఉద్యోగ వర్గంగా ఉన్న ఎన్నికల సిబ్బందికి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విధానానికి తూట్లు పొడిచినట్లే. ప్రతి ఉద్యోగి తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా సత్వరం చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టి సారించాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

### నరమేధంలో నాలుగు రోజుల విరామం

ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన ఒప్పందం వల్ల పాలస్తీనాలో నాలుగు రోజుల పాటు యుద్ధం నిలవడం కొంచెం కంటి తుడుపు. వేలాదిమంది అమాయక పౌరులు రోజూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న యుద్ధంలో కొన్నిఊపిరులు అయినా మిగులుతాయని కొంచెం ఆశ. అక్టోబర్ ఏడున హమాస్ దాడి చేసి 1200 మంది ఇజ్రాయెల్ పౌరుల ప్రాణాల్ని బలి తీసుకోగా, అక్కడి నుండి ఇజ్రాయెల్ విరుచుకుపడి పాలస్తీనాలో గాజా ప్రాంతంలో 14వేల మంది ఉసురుతీసింది. అందులో పౌరులు ఎక్కువ. తీవ్రవాదులు తక్కువ. ఇల్లు, ఆస్పత్రి, పిల్లలూ అని చూడకుండా దొరికిన వాటిని దొరికినట్టే ధ్వంసం చేసింది. ఆ ప్రాంతంలోకి ఆహారం, మందులు, మంచినీళ్లు తదితర మానవతా సాయంకూడా అందనివ్వలేదు. ప్రస్తుతం హమాస్ చేతిలో ఉన్న బందీలు, ఇజ్రాయెల్‌లో ఉన్న పాలస్తీనా ఖైదీల మార్పిడి ఒప్పందంతో నాలుగు రోజుల శాంతి సంధి సాధ్యమైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### బస్సుల కొరతను అధిగమించాలి

ఆర్టీసీసంస్థ ఉదయం, సాయంత్రం వేళలలో అరకొర బస్సులు నడపడంవల్ల సామాన్య ప్రజలు బాగా ఇబ్బందులకు గురవుతున్నారు. చాలాబస్సులలో ఉదయం, సాయంత్రంనిలబడి ప్రయాణం చేస్తున్నారు. కొన్ని రూట్‌లలో అయితే ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ సంస్థవారు మేల్కొనవలసిన అవసరం, అవశ్యకత చాలా ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఉద్యోగాల కోసం యువత విదేశాలబాట

పరాయి పాలనలో మగ్గిపోయి, వారికి ఊడిగం చేయలేక అనేక పోరాటాలు, బలిదానాలుచేసి, తెచ్చుకున్ననేటి స్వతంత్ర భారతంలో డెబ్బై సంవత్సరాల తర్వాత కూడా మన యువతకు స్వదేశంలో ఉద్యోగ కల్పన చేయలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే. అనేకమంది విదేశీయులకు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల మక్కువ ఉన్నా వారికక్కడికి వస్తే బతకడం కష్టమని బలంగాఉంది. అన్ని రాష్ట్రాలలోని ప్రాంతీయ ప్రభుత్వాలు మారాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు మాకే అంటున్నా కార్యాచరణ నిర్వీర్యమవుతుంది. ఉపాధి దొరకని కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోవడం వేలెత్తి చూపిస్తుంటే ఉద్యోగం దొరకని యువతరాష్ట్రాలు, దేశాలు దాటుతుంటే ఈ వలసలకు కేంద్రం వైఫల్యం కదా! ఉన్నత విద్య, ఉద్యోగమంటూ ప్రతియేటా అన్ని దేశాల నుండి అగ్రరాజ్యం అమెరికాకు, ఇంకాఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఇలాలక్షల సంఖ్యలో వెళ్తున్న వారిలో మన దేశం ముందుంది. అక్కడే సెటిల్ అయి అక్కడి పౌరసత్వం పొంది స్వదేశాన్ని చీదరించుకుంటూ విదేశీయులా బతుకుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### చట్టాల్లో మార్పు అవసరం

అవినీతి అక్రమ సంపాదన వంటి నేరాలు చేసి జైలుకెళ్లిన రాజకీయ ప్రముఖులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులని బెదిరించడం డబ్బుని ఖర్చుపెట్టి తీర్పు తమకి అనుకూలంగా వచ్చేలా చేసుకోవడం అధికారుల అండదండలతో కేసులను నీరుగార్చే వంటి పనులు చేయవచ్చు. అందుకే ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వటం కాకుండా వారు ఏతప్పు చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. లేదంటే తమను అక్రమంగా అరెస్టు చేశారని ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తమను వేధిస్తోందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇప్పటి పరిస్థితుల మాటేమిటి?

రాష్ట్ర పాలకులు అప్పుడెప్పుడో 40ఏళ్ల నాటి పరిస్థితులను ఏకరవు పెడుతున్నారు. ఆరోజుల్లో అన్నిఆకలి చావులు. ఆత్మహత్యలు అని విమర్శిస్తున్నారు నాటి పాలకుల మీద నోరుపారేసుకుంటున్నారు. ఇప్పుడు మాత్రం ఇవితక్కువగా ఉన్నాయా? పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల విద్యార్థులు, అప్పులపాలై రైతులు, నిరుద్యోగులు, యువతులు ఇలా ఎందరు బలవన్మరణాలకు పాల్పడడంలేదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల్లో రాజకీయ చైతన్యం రావాలి!

ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతిఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.



డా.పోలం సైదులు

ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతిఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే. మనది గొప్ప ప్రజాస్వామిక దేశం. అందులో ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్న, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మేలు చేయడానికి, వారికి పాలకవర్గంలో చోటు కల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికీ ఇంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గావించిన పేద ప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలువహిస్తూ, అల్పసంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని తమ హక్కులసాధనకై తమ ప్రజలను మమేకం చేసుకుంటూ చైతన్యపరుస్తూ ముందడుగు వేసే ప్రయత్నంలో 'విభజించి- పాలించు' అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగా చీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా, ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్ప తమ ప్రజల కోసం చేయాలనుకున్న పనులుచేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. విద్యఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాల దృష్ట్యారాజకీయంగాఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజం లేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజ శ్రేయస్సుకాంక్షించి రాజకీయంగా అడుగులు వేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్ష్యసాధింపు కార్యక్రమాలకు నోచుకోని రాజకీయ మనుగడ లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్న లక్ష్యాల నెరవేరనకు నోచుకోలేకపోతున్నారు. సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33 శాతం రిజర్వేషన్స్‌కలిగి ఉన్నారు. గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొంటూ 'మాకు ఎవరు సాటి లేరు' అని నిరూపిస్తూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రాబోతుంది. కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ 'ఆడచాటు మగపెత్తనం' రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన, వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనివ్వడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ప్రస్తుతం అధిక శాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారితెలివి రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి ఒక మహిళా శక్తిఏంటో నిరూపించ



లేదా? ప్రతిభాపాటిల్ గారు దేశ ప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా, విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ గారు ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, వసుంధర రాజే, సుచేతా కృపాలాని, ఉమా భారతి, రబ్రీదేవి, ఆనందిబెన్, పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. నిస్వార్థపూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన, హక్కులు, విధుల గురించి తెలిసిఉండాలి. సమాజంలో ఎవరి జనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని? జరగాల్సిన అభివృద్ధి ఎంత? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి? ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి? ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఇలా పలు రకాల అంశాల పట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు, పాఠశాల విద్యనుండి వారి వయసుకు తగినట్లుగా ప్రతి తరగతిలో పొందుపరిచి, ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసే విధంగా బోధన కొనసాగాలి. అలాగే ప్రసార సాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకపక్షాలపైన ఎంతైనా ఉన్నది. సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువత ఉన్నది. ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్‌ఫోన్‌ల సౌకర్యం ఉంది. అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెలసుబాటు ఉంది. అలాంటి వనరుల్ని కాలక్షేపం కోసం వెచ్చించకుండా రోజులో కొంత సమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్తలు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్రను, వర్తమాన అంశాలు, వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబ సభ్యులతో చర్చిస్తూ, చైతన్యం అవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు, రచయితలు, కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు. పుస్తక పఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు. కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు. ఇలాగైతే భవిష్యత్‌లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశంఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనంపై ఆసక్తికనబరిచే కార్యలకాపాలకు పూనుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్‌గా చెలామణవుతూ రాజకీయ నాయకులకు అనుచరులుగా మారుతున్నారు. కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ, ఒకరిపై మరొకరు పగలు ప్రతీకారాలు ఏర్పరుచుకొని విభిన్నరకాల సమస్యల బారినపడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాజకీయాల పట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థ, నిష్పక్షపాత, అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకు చేరి బలంచేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం. ●

# ఆహార వృధాను అరికట్టలేమా?

దుంగ జయరాం

మనదేశంలో దాదాపు 23 కోట్ల మందిదారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు మూడువేల మంది ప్రతిరోజు సరైన ఆహారంలేక కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు. మరోపక్క చాలా సందర్భాల్లో ఆహారం లేదా ఆహార ధాన్యాలు వృధాఅవుతున్నాయి. మానవాళితో సహా సకల జీవరాశులు మనుగడకు ఆహారం తప్పనిసరి. 2022లో ప్రపంచంలో సుమారు 783 మిలియన్ల ప్రజలు ఆకలిని ఎదుర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఈ సంఖ్యని మరింత పెంచింది. ఎంతో విలువైన ఆహారం ప్రపంచవ్యాప్తంగా నిర్లక్ష్యం, నిల్వచేయడానికి తగిన సాంకేతికత పరిజ్ఞానం లేకపోవడం వంటి కారణాల వలన కలుగుతున్న ఆహార నష్టం, వృధా నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ, ఆర్థిక సవాల్. ఇది భవిష్యత్తులో ప్రపంచ ఆహార సంక్షోభానికి దారి తీసే ప్రమాదం కలిగి ఉండడంతోపాటు ఆహార వ్యవస్థ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. పొలాల నుండి మన వంటశాలల వరకు, సరఫరా గొలుసు, అడుగడుగునా ఆహార వ్యర్థాలు సంభవిస్తాయి. అస్థిరమైన ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిణామాలకు దారితీస్తాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మన సహజవనరులు క్షీణిస్తున్నందున ఆహారవ్యర్థాల ప్రభావం గతంలోకంటే చాలా తీవ్రంగా ఉంది. వృధావలన ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే వనరులైన నేల, నీరు, శ్రమ, మూలధనం కూడా వృధా అయినట్లే. ఇది ఆహార భద్రత, లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేసి ఆహార ధరలను పెంపునకు దోహదం చేస్తుంది. ఈ నష్టం అనేది ఆహార పంట కోతకు వచ్చినప్పటి నుండే మొదలవుతుంది. ఆహారం ఉత్పత్తి, ప్రాసెసింగ్, అమ్మకాలు, వినియోగం దశలలోఆహారం నష్టం జరుగుతుంది. పంట పండే సమయంలో వచ్చే తెగుళ్ళ, ప్రకృతి వైపరీత్యాలు, పంటలు కోత తరువాత సరైన పద్ధతులలో నిల్వ చేయకపోవడం, రవాణా చేసేటప్పుడు, జరిగే వృధా ఈ దశలలో భాగాలే. ఆహార వృధా కేవలం పంటలకే పరిమితం కాదు. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటికి కూడా అనువర్తిస్తుంది. ఆహారవ్యర్థాల సూచిక అనేది మొత్తం ఆహార వ్యర్థాలను కొలుస్తుంది. ఇటీవల ఐక్యరాజ్యసమితి పర్యావరణకార్యక్రమం, వరల్డ్ వైడ్ రెస్పాన్సిబుల్ అక్రెడిటెడ్ ప్రొడక్షన్‌లు సంయుక్తంగా ఆహార వ్యర్థాల సూచిక2021 నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2019లో దాదాపు 931 మిలియన్ టన్నుల ఆహారవ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయని, ఇందులో 61శాతం గృహాలు, 26శాతం ఆహార సేవ, 13శాతం రిటైల్‌ల నుండి వచ్చాయని తెలిపింది. ఒక సంవత్సర కాలంలో తలసరిగా 39 కిలోల అతి తక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా ఆస్ట్రియా, 189కిలోల అతి ఎక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా నైజీరియాలు రికార్డుకెక్కాయి. 2023లో అత్యధికంగా ఆహారాన్ని వృధాచేసే దేశాలుగా మొదటి రెండు స్థానాలలో చైనా, భారత దేశాలు నిలిచాయి. ఐక్యరాజ్యసమితి లక్ష్యించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్‌టార్గెట్ 12.3ని, ఆహారవ్యర్థాలు 2030 సంవత్సరానికల్లా 50శాతం తగ్గించాలని 2022వ సంవత్సరంలో యునైటెడ్ నేషన్ బయోడైవర్సిటీ సదస్సులో పాల్గొన్న అన్ని దేశాలు తీర్మానించాయి. యు.యన్.ఇ.పిఫుడ్ వేస్ట్ ఇండెక్స్‌రిపోర్టు 2021 ప్రకారం భారతదేశంలో గృహ ఆహారవ్యర్థాలు ప్రతివ్యక్తికి సంవత్సరానికి 50 కిలోలు లేదా దేశంమొత్తానికి తీసుకుంటే 68.76 మిలియన్ టన్నులున్నట్లు అంచనా వేయబడింది. ఇది రూ.50వేల కోట్లకు లేదా మన దేశజిడిపిలో ఒకశాతానికి సమానం. వివాహాలు పార్టీలు, పండుగల సందర్భంగా మిగిలిన ఆహారపదార్థాలను ఫుడ్ బ్యాంకులు లేదా ఆకలితో ఉన్నవారికి లేదా అనాధాశ్రమాలకు ఇవ్వాలి. ఆహారవృధా అరికట్టడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి. ●

# కరవును మభ్యపెడుతున్న పాలకులు!

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షాభావం వలన అనేక ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, పల్నాడు, కృష్ణా, గోదావరి డెల్టాల్లో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగాఉన్నాయి. రాష్ట్రంలో సాధారణ సగటు ఖరీఫ్ సేద్యం 72లక్షల ఎకరాలకుపైగా ఉంది. ఈ ఖరీఫ్‌సీజన్‌లో 25లక్షల ఎకరాల దాకా సేద్యం జరగలేదు. రాయలసీమలో 18 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన వేరుశనగ ఏడు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. జూన్-జులై నెలల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. సెప్టెంబర్ -అక్టోబర్‌లో ఎండలు వేసవి కాలాన్ని గుర్తు చేశాయి. అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయి. సాగునీరు అందక పైర్లను కాపాడుకునేందుకు సాగు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో కూడా భూగర్భజలాలను వినియోగించాల్సి వచ్చింది. అందుకు రైతాంగం వ్యయప్రయాసలకు గురైయ్యారు. సాగరు కుడికాలువకు నీరు విడుదలకాకపోవడం వలన పల్నాడుజిల్లాలో సాగు కావాల్సిన 5.12లక్షల ఎకరాల్లో ఇప్పటివరకు 54వేల ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. మిగిలిన భూమిలో సేద్యం మూలపడింది. నీటి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటుతున్నది. కరవు పరిస్థితులు కళ్ల ముందు కన్పిస్తున్నా దాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం వహించింది. ఫలితంగా సకాలంలో రైతాంగానికి చేయూత కరవైంది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు కరవు మండలాలను ప్రకటించాలని రైతాంగం వ్యవసాయరంగ నిపుణులు, రైతు కూలీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తీవ్రం కావడంతో చాలా ఆలస్యంగా కరవు మండలాలను ప్రకటించింది. కరవు ప్రకటన నిబంధనల ప్రకారం అక్టోబర్ నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటిస్తారు అని నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 300 వందలకుపైగా మండలాల్లో కరవు పరిస్థితులు ఉంటే 103 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించడం చూస్తే వాస్తవకరవు పరిస్థితులను ప్రభుత్వం మభ్యపెడుతుందని అర్థమవుతున్నది. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రాంతంలో కరవు ఉందా? లేదా? అని నిర్ధారించడానికి అనుసరించే ప్రమాణాలు ఏ ప్రభుత్వానికైనా ఒకేలా ఉంటాయని, వాతావరణ శాఖ విడుదల చేసే వర్షపాతం, నీటి వనరులు, పంటల విస్తీర్ణత, భూమిలో తేమశాతం, వృక్షజాతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కరవు మండలాల నిర్ధారణ జరుగుతుందని, దానికి అనుగుణంగానే కరవు మండలాలు ప్రకటించామని తన నిర్ణయాన్ని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కరవు నిర్ధారణకు, పంటనష్టపరిహారానికి ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణాలు రైతాంగ ప్రయోజనాలకు తీవ్రనష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిబంధనలనే కొనసాగిస్తున్నాయి. ఫలితంగా కరవు ప్రాంతాల ప్రకటనలోనూ, నష్టపరిహారం విషయంలోనూ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. నిబంధనలు పక్కనపెట్టి కరవు పరిస్థితి ఉందా, నష్టం జరిగిందా లేదా అన్నది మాత్రమే



పరిగణనలోకి కరవు ప్రాంతాలను ప్రకటించినప్పుడే రైతాంగానికి న్యాయం జరుగుతుంది. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కరవు మండలాలను, పంటనష్టపరిహారాన్ని ప్రకటిస్తున్నాయి. రైతాంగ ప్రయోజనాలను విస్మరించడం, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరపటమే అందుకు కారణం. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్రంలో ఏర్పడిన కరవును తక్కువ చేసిచూపెడుతున్నది. 2014 నుండి 2018వరకు టిడిపి ప్రభుత్వ పాలనలో తీవ్రమైన కరవు తాండవించింది. రాష్ట్రంలోని అత్యధిక మండలాలు కరవు వాతపడ్డాయి. అయినప్పటికీ కరవు మండలాల ప్రకటన చాలా తక్కువ ప్రకటించింది. 2014-15లో మూడు దఫాల్లో కరవు మండలాలను ప్రకటించారు. 2015లో కరవు మండలాలను నవంబరువరకు ప్రకటించలేదు. 2016లో కరవువస్తే 2017 ఫిబ్రవరి వరకు ప్రకటన చేయలేదు. 2018లో రాష్ట్రంలో తీవ్రకరవు ఏర్పడినా కరవు మండలాల ప్రకటనలో తీవ్రజాప్యం జరిగింది. 2018 రబీ కరవుకు సంబంధించి ఎన్నికల దృష్ట్యా 2019ఫిబ్రవరిలో మాత్రం ఒకేసారి కరవు మండలాలను ప్రకటించింది. కరవు సహాయ చర్యల్లో కూడా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల విఫలమవుతున్నాయి. ప్రకటించే సహాయం నామమాత్రంగానే ఉన్నా అది కూడా అందరికీ అందటంలేదు. 2016లో ప్రకటించిన కరవు సహాయం 2015 నవంబరలో కొద్ది మందికే అందింది. 2016, 2017లలో అందిన నామమాత్రపు సహాయం కూడా చాలా ఆలస్యంగా అందింది. 2018లో ఖరీఫ్ నష్టం 1,832.28 కోట్లు, రబీలో 356.45 కోట్లు నష్టం జరిగితే టిడిపి ప్రభుత్వం ఎటువంటి సహాయంచేయలేదు. మోడీప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించిన కరవు సహాయం మరింత ఘోరంగా ఉంది. 2014లో ఏర్పడిన కరవు నష్టాన్ని పరిశీలించడానికి కేంద్రబృందం 2015 ఏప్రిల్ వచ్చిందంటేనే రాష్ట్రంలో ఏర్పడిన కరవు ఎడల కేంద్రం వైఖరి స్పష్టమవుతుంది. రాష్ట్రం కరవుసహాయాన్ని 1924 కోట్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరితే ఇచ్చింది. 181 కోట్లు మాత్రమే. ప్రతి కరవు సందర్భంలోనూ కేంద్రం నుంచి అందే సహాయం ఈ విధంగానే ఉంది. ఈసంవత్సరం ఏర్పడిన కరవును ఎదుర్కొనేందుకు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించలేదు. కరవు సహాయం కోసం పూర్తివివరాలతో నివేదిక పంపినట్లు మాత్రమే చెబుతున్నది. కరవును ఎదుర్కొనేందుకు 688 కోట్లు సహాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. జూన్ నుంచే రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులుంటే ఇప్పటిదాకా కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు. కరవును అంచనా వేయడానికి కేంద్ర బృందం ఎప్పుడు వస్తుందో తెలియదు. కేంద్రం ఎప్పుడు, ఎంత ఇస్తానంటుందో తెలియదు. అప్పటిదాకా కరవు సహాయక చర్యలమాటేమిటి? కరవు ఎప్పుడుఏర్పడినా రైతాంగంతోపాటు ఇబ్బందులపాలయ్యేదిగ్రామీణ పేదలే. పంటనష్టపోయి రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులను పెంచి, ఆ పనులకు కూలిరేట్లను పెంచి వలసలను ఆపాలి. వ్యవసాయ కూలీ కుటుంబాలకు 15వేల చొప్పున ఉచితఆర్థిక సహాయంతోపాటు 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలి. కరవుమండలా ల్లోని రైతులుతీసుకున్న వ్యవసాయ బ్యాంకుల రుణాలను రద్దు చేయాలి. తిరిగి వడ్డీలేని రుణాలివ్వాలి. ఆరుతడి పంటలకు ఉచితంగా విత్తనాలు, రెండుబస్తాల ఎరువులు ఇవ్వాలి. ●

# మరో 17మంది బందీలను విడిచిపెట్టిన హమాస్

## మానవతా సాయం అందడంలో ఆలస్యం



**గాజా, నవంబరు 26:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సిద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు, అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని ఆస్పత్రుల్లో చేర్పించినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలి విడతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరుపక్షాల మధ్య రెండు నెల లుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభిం చింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచి పెట్టాల్సి ఉంది.

### ఉత్తర గాజా కమాండర్ హతం!

**జెరూసలేం, నవంబరు 26 :** హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా గాజా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అనేకమందిని అంతమొందించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధంలో తమ సీనియర్ కమాండర్లలో ఒకరు, ఉత్తర గాజా ఇన్‌చార్జి అహ్మద్ అల్-ఘూండౌర్ మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. అయితే.. ఎప్పుడు, ఎక్కడ మరణించాడనేది మాత్రం వెల్లడించలేదు. మరో ముగ్గురు సైనిక నేతలు కూడా చనిపోయినట్లు తెలిపింది. అక్టోబరు 7న హమాస్ మెరుపుదాడుల తర్వాత ఉత్తర గాజాను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడి పౌరులను దక్షిణానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. హమాస్ సాయుధ దళంలో అల్-ఘూండౌర్ ఉన్నతస్థాయి సభ్యుడు. ఉత్తర గాజాకు బ్రిగేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇజ్రాయెల్‌తో సాగుతోన్న యుద్ధంలో ఇప్పటివరకు మృతి చెందిన హమాస్ సభ్యుల్లో ఇతడే కీలకమైన వ్యక్తి అని అంతర్జాతీయ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. గతంలోనూ ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి మూడుసార్లు తప్పించుకున్నట్లు తెలిపాయి. 2017లో అమెరికా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. ఆర్థిక ఆంక్షలూ విధించింది. అంతకుముందు నిరిమ్ మారణకాం డకు బాధ్యుడైన బిలాల్ అల్ కేద్రా, హమాస్ ఏరియల్ ఫోర్స్ హెడ్ అబు మురద్, నక్బా యూనిట్ కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్వాంది తదితరులను ఇజ్రాయెల్ సైన్యం హతమార్చింది.



### వెస్ట్‌బ్యాంక్‌లో 8 మంది పాలస్తీనీయన్ల మృతి

ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉండగా వెస్ట్‌బ్యాంక్‌లో మాత్రం ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల వ్యవధిలో ఎనిమిది మంది పాలస్తీనీయన్లను ఇజ్రాయెల్ దళాలు కాల్చిచంపాయని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది. జెనిన్ శరణార్థి శిబిరంలో ఐదుగురు మృతి చెందగా, సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లో ఒకరు, ఇతర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం సైతం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన తండ్రీకొడుకులను కారుతో ఢీకొట్టి చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లగా అక్కడి వారు తమపై దాడి చేశారని, దీంతో కాల్పులు జరిపినట్లు చెప్పింది. ఈ ఘటనలో మరణించిన వాంతా ఉగ్రవాదులని తెలిపింది.



# సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఆదివారం ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం అందరు కలిసి ఫోటో దిగారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ మూమెంట్, ఆర్గ్యూయింగ్ కౌన్సిల్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు చేసిన వినతి మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 1949 నవంబర్ 26 న కాన్స్‌టిట్యూయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా మన దేశానికి రాజ్యాంగం అవసరాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేసింది. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్న విషయం తెలిసిందే.

**జాతీయ స్థాయిలో జ్యుడీషియల్ సర్వీసెస్ అవసరం:ముర్ము:** అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జ్యుడిషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేసి న్యాయమూర్తులను ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. అఖిలభారత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం ద్వారా ఐఎఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్‌లకు మెరికల్లాంటి వారు ఎంపికవుతున్నారని చెప్పారు. జ్యుడిషియల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టడం ద్వారా యువతకు అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

**దేశ పౌరుల కోసం సుప్రీం తలుపులు తెరిచే ఉంటాయి: చంద్రచూడ్:** సర్వోన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్నవ్యవస్థల ద్వారా న్యాయం జరగకపోతే చిట్టచివరిగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని, అలాంటి వారికి న్యాయం అందాల్సిన అవసరంఔఉందన్నారు.ప్రజల కోసం న్యాయస్థానంతలుపులు తెరిచేఉంటాయని భరోసా ఇచ్చారు.

# 'నవంబర్ 26 ఉగ్రదాడి' భారత్‌పై జరిగిన అత్యంత హేయమైన చర్య

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** సరిగ్గా 15 యేళ్ల క్రితం ఇదే రోజున భారత్ అత్యంత హేయమైన ఉగ్రదాడిని ఎదుర్కొందని ప్రధానిమోడీ గుర్తు చేశారు. ఆ దాడి నుంచి కోలుకుని, ధైర్యంగా ఉగ్ర వాదాన్ని అణచివేయడం భారత్ సామర్థ్యానికి నిద ర్శనమని తెలిపారు. ముంబయి ఉగ్రదాడి జరిగి 15 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి ఘటన గురించి ప్రధాని మోడీ 'మన్ కీ బాత్'లో ప్రత్యే కంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. ఈ దాడిలో అమరు లైన వారి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. నవంబరు 26 ఉగ్రదాడిని దేశం ఎప్పటికీ మరువదు. ఆ రోజు దేశం అత్యంత దారుణమైన ఉగ్రదాడిని ఎదుర్కొంది. ఆ దాడితో ముంబయి వణికిపోయింది. కానీ దేశం ఆ ఉగ్రదాడి నుంచి పూర్తి సామర్థ్యంతో కోలుకుని, ధైర్యసాహసాలతో ఉగ్రవాదాన్ని అణచివేస్తోంది అని ప్రధాని మోడీ అన్నారు.నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. ఒక వ్యక్తికి మనం నైపుణ్యంతో శిక్షణ ఇస్తున్నామంటే వారికి మనం ఉపాధి కల్పిస్తున్నట్లేనని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా గత నాలుగు దశాబ్దాలుగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సేవలను ప్రధాని ప్రశంసించారు. దేశ ప్రజలంతా తమ విధులను సరిగా నిర్వహించడం వల్ల దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని ప్రధాని తెలిపారు. గత పండుగ సీజన్లో దేశంలో స్థానిక ఉత్పత్తులకు సంబంధించి రూ.4 కోట్ల వ్యాపారం జరిగిందని, భారత్‌లో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే స్పృహ ప్రజల్లో పెరిగిందనేందుకు ఇది నిదర్శనమని అన్నారు. అలాగే, పండుగ సీజన్ కొనుగోళ్లలో ఎక్కువగా యూపిఐ ద్వారా చెల్లింపులు చేయడం డిజిటల్ చెల్లింపుల్లో దేశం సాధించిన పురోగతికి తార్కాణమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాలు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో దేశవ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెళ్లి షాపింగ్‌లో స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకునా విజ్ఞప్తి. చాలాకాలంగా వివాహం కోసం ఇతర దేశాలకు వెళ్లడం నన్ను కలవరపెడుతోంది. దీని గురించి నా కుటుంబ సభ్యులతో కాకపోతే ఇంకెవరితో చెప్తాను. విదేశాల్లో పెళ్లి చేసుకోవడం అవసరమా? దాని గురించి మీరంతా ఒకసారి ఆలోచించాలి. పేద కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు లోకల్ ఫర్ వోకల్ ప్రాధాన్యంగురించి చెబుతున్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకునే ఉన్నతకుటుంబాల వారు దీని గురించి ఆలోచించాలని నా విజ్ఞప్తి. మీరు భారత్‌లో వివాహాలు చేసుకోవడం వల్ల లోకల్ ఫర్ వోకల్‌కు ఎంతో మద్దతు ఇచ్చినట్లవుతుందని ప్రధాని తెలిపారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో నీటిఎద్దడి కూడా ఒకటి. ప్రజలంతా సమష్టిగా కృషిచేస్తే ఏదైనా సాధించవచ్చనేందుకు ఉదాహరణ గుజరాత్‌లోని అమ్రేలిలో నిర్మించిన అమృత్ సరోవర్.వీటిని దేశంలోని ప్రతిజిల్లాలో నిర్మించాలని ప్రధాని మోడీ కోరారు. నవంబరు 26కు మరో ప్రాముఖ్యత కూడా ఉందని మోడీ గుర్తుచేశారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. 2015లో డాబిఆర్ అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాలను మనం నిర్వహించుకున్నాం. అప్పుడే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలనే ఆలోచన వచ్చింది. దాన్ని అమలు చేశాం అని ప్రధాని వెల్లడించారు.

# టన్నెల్ వద్ద 'వర్టికల్ డ్రిల్లింగ్' ఆరంభం

## రెస్క్యూ కోసం సైనిక దళాలకు పిలుపు



**డెహ్రాడూన్, నవంబర్ 26:** ఉత్తరాఖండ్ సిల్క్యారా సొరంగం కూలిపోవడంతో గత 15 రోజులుగా 41 మంది కార్మికుల అందులోనే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు దేశంలోని నిపుణులతో సహా అంతర్జాతీయ టన్నెల్ నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. ఇటీవల అమెరికా నుంచి తీసుకువచ్చిన ఆగర్ మిషన్ సాయంతో రెస్క్యూ పనులు త్వరలోనే ముగుస్తాయని, కార్మికులంతా బయటపడతారని అంతా భావించారు. 57 మీటర్ల దూరంలో ఉన్న వారిని రక్షించేందుకు 47 మీటర్ల వరకు స్టీల్ పైపుల్ని అమర్చారు. అయితే మిషన్ విరిగిపోవడంతో ఈ ప్రయత్నాలను విరమించారు. ప్రస్తుతం కార్మికులను రక్షించేందుకు నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చేసి వారిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేసేందుకు ఇండియన్ ఆర్మీకి పిలుపు అందింది. ఆర్మీ మాన్యువల్ డ్రిల్లింగ్ ప్రారంభించనుంది. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ యొక్క ఇంజనీర్ గ్రూప్ అయిన మద్రాస్ సాపర్స్ యొక్క యూనిట్ ఈ రోజు రెస్క్యూ ఆపరేషన్‌లలో సహాయం చేయడానికి సైట్‌కు చేరుకుంది. నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహమూద్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులను రక్షించేందుకు మల్టిపుల్ ప్లాన్ ఉన్నాయని తెలిపారు.

పెద్దగా అడ్డంకులు లేకుంటే వర్టికల్ డ్రిల్లింగ్ ద్వారా మరో నాలుగు రోజుల్లో సొరంగం వద్దకు చేరుకోవచ్చని తెలిపారు. 360 గంటలకు పైగా 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరికి పైపుల ద్వారా ఆక్సిజన్, ఆహారం, నీరు, మందులు అందుబాటులో ఉన్నాయి. దీంతో వారంతా ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌కి చాలా సమయం పట్టవచ్చని, పర్వతంపై నుంచి పనిచేస్తున్నప్పుడు ప్రతీది అనూహ్యంగా ఉంటుందని, మేము ఎలాంటి టైమ్ ఫ్రేమ్ చెప్పలేమని అన్నారు. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణులు అర్నాల్డ్ డిక్స్, కార్మికులు క్రిస్మస్ రోజు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

## కర్ణాటకలో రాజ్యాంగ బద్ధ కార్యకలాపాలకు మాత్రం అనుమతి: సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 26:** కర్ణాటకలో రాజ్యాంగ బద్ధంగా జరిపే కార్యకలాపాలకు మాత్రమే అనుమతి ఉంటుందని మిగతా వేటిని అనుమతించబోమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు.ఆయన ఆదివారం విధానసౌధలో జరిగిన రాజ్యాంగ పీఠిక వాచనం కార్య క్రమంలో మాట్లాడారు.భారత రాజ్యాంగ పీఠిక అనుమతి దినోత్సవం సభలో పాల్గొన్నారు. గత సర్కారు హయాంలో జరిగిన కోస్తా ప్రాంతాల్లో పోలీస్ నైతిక గిరి కార్యకలాపాల వలన కర్ణాటకకు మచ్చ వచ్చిన విషయం విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల్లో భారత రాజ్యాంగం గురించి రాజ్యంగ పీఠిక గురించి ఆదేశిక సూత్రాల గురించి అవగాహన కలిగించేందుకు ప్రతి సర్కారు బడిలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేశామన్నారు.దీనిని అన్ని సర్కారు పాఠశాలలు కచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు.భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాల బాటలో పయనిస్తామన్నారు.ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు అధికారులు రాజ్యాంగ పీఠిక వాచనం కార్యక్రమంలో పీఠికను చదివారు. ఆతరువాత సిఎం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీ సింపుల్ మెజారిటీతో అధికారానికి రానుందని చెప్పారు.



# మయన్మార్ సాయుధ గ్రూప్ చేతికి చైనా బోర్డర్ గేట్!

**మయన్మార్, నవంబరు 26:** మయన్మార్‌లోని కీలక ప్రదేశాలు సాయుధ గ్రూపుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. దీంతో ఆ దేశం మరింత అస్థిరంగా మారింది. తాజాగా చైనా సరిహద్దుల్లోకి కీలక మార్గాన్ని సాయుధ గ్రూపులు స్వాధీనం చేసుకున్నాయి. మయన్మార్‌లో సాయుధ పోరు తీవ్రరూపం దాల్చింది. ఉత్తర షాన్ రాష్ట్రంలోని ఓ మైనారిటీ సాయుధ గ్రూపు.. చైనా సరిహద్దు సమీపంలోని ప్రాంతాలను మయన్మార్ సైన్యం నుంచి స్వాధీనం చేసుకొంది. ఇక్కడ అక్టోబరులో మూడు మైనారిటీ గ్రూపులు కలిసి సైన్యానికి వ్యతిరేకంగా ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ సైనిక స్థావరాలు, చైనాతో వ్యాపార సంబంధాలు నడిపే కీలక నగరాన్ని ఇవి తమ అధీనంలోకి తీసుకొన్నాయి. మయన్మార్ సైన్యానికి నగదు చేరకుండా చూడటానికి ఇక్కడి వాణిజ్య మార్గాన్ని మూసివేశాయి.

తాజాగా ఈ మూడు సాయుధ గ్రూపుల్లో ఒకటైన 'ది మయన్మార్ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఆర్మీ' (ఎంఎన్‌డిఎఎ) చైనా సరిహద్దుకు దగ్గరగా ఉన్న మూసె జిల్లాలోని కీలకమైన క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను స్వాధీనం చేసుకుంది. అక్కడ ఎంఎన్‌డిఎఎ పతాకాన్ని ఎగురవేసింది. ఈ విషయాన్ని స్థానిక పత్రికలు ధ్రువీకరించాయి. ఈ గ్రూపునకు మద్దతుగా ఉన్న అరాకాన్ ఆర్మీ, టాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ బలగాలు చైనా సరిహద్దుల్లోని కీలక వాణిజ్య ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు ఎంఎన్‌డిఎఎ అనుకూల పత్రికలు పేర్కొన్నాయి.

చైనా-మయన్మార్ మధ్య ఉన్న క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను కరోనా సమయంలో మూసివేశారు. 2022లో దీనిని తిరిగి తెరిచారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఇది కీలక ప్రదేశం. గత వారం సైనిక ప్రతినిధి జామిన్ మాట్లాడుతూ.. ఈ సరిహద్దు వద్ద 120 ట్రక్కులు కాలిపోయాయని ప్రకటించారు. దీనికి సాయుధ గ్రూపులే కారణమని నిందించారు. ఈ పరిణామాలతో అప్రమత్తమైన చైనా మయన్మార్ సరిహద్దుల్లో సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. యునాన్స్ ప్రావిన్స్‌లో ఇవి నవంబరు 28 వరకు జరుగుతాయని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. మయన్మార్‌లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. మిలిటరీ పాలకులపై స్థానికంగా సాయుధ తిరుగుబాట్లు పెరుగుతున్నాయి. ఈపరిణామాల నడుమ భారత్ అప్రమత్తమైంది. మయన్మార్‌లో దిగజారుతోన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు ఆ దేశానికి అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఇప్పటికే సూచించింది. ఇప్పటికే మయన్మార్‌లో నివసిస్తున్న వారు ముందుజాగ్రత్తలు తీసుకోవాలంటూ భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. ఇక తిరుబాటును అణచివేసే క్రమంలో మయన్మార్ ఆర్మీ ఊచకోతకు దిగుతోంది. దీంతో అక్కడి నుంచి సైనికులు, పౌరులు పారిపోయి భారత్‌లోని మిజోరం రాష్ట్రానికి వస్తున్నారు.

# అమెరికా యుద్ధనౌకను తరిమికొట్టిన చైనా


**బీజింగ్, నవంబరు 26:** చైనా-అమెరికా మధ్య శిఖరాగ్ర స్థాయి చర్చలు ముగిసి రెండు వారాలు కూడా కాలేదు. మళ్లీ ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా వీరి వివాదానికి దక్షిణ చైనా సముద్రం మరోసారి వేదికగా మారింది. అమెరికా యుద్ధనౌకను దక్షిణ చైనా సముద్రం నుంచి తరిమేశామని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వీచాట్ పోస్టులో ప్రకటించింది. మరోవైపు అమెరికా మాత్రం తమ డెస్ట్రాయర్ హాప్పర్ దక్షిణ చైనా సముద్రంలో పరాసల్ ద్వీపాల వద్ద అంతర్జాతీయ జలాల్లో తమకు ఉన్న నౌకాయాన హక్కును నొక్కి చెప్పిందని పేర్కొంది. గత వారం అమెరికా డెస్ట్రాయర్ యుఎస్‌ఎస్ హాప్పర్ దక్షిణ చైనా జలాల్లోకి ప్రవేశించింది. దీంతో తమ యుద్ధనౌకలు, వాయుసేన విమానాలు రంగంలోకి దిగి హాప్పర్‌ను ఆ జలాల నుంచి బయటకు పంపి నట్లు చైనా పేర్కొంది. అంతేకాదు దక్షిణ చైనా సముద్రంలో అమెరికా భద్రతా పరమైన సమ స్యలు సృష్టిస్తోందని ఆరోపించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఫిలిప్పీన్‌స విదేశీ బలగాలను చేర్చుకుంటోందని బీజింగ్ విమర్శించింది. ఇటీవలే ఫిలిప్పీన్స్-అమెరికా దళాలు ఇక్కడ సంయుక్త గస్తీ నిర్వహించడంపై చైనా గుర్రుగా ఉంది.

బీజింగ్ ఇటీవల దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేసింది. వివా దాస్పద స్థలంలో తమ చేపల వేట పడవలు రాకుండా బీజింగ్ ఇలా చేసిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. మరోసారి ఫిలిప్పీన్స్ నౌకను తమ నౌకతో ఢీకొట్టేందుకు యత్నించింది. ఇక కెనడా, ఆస్ట్రేలియా నిఘా విమానాలను ఈ సముద్రంపై ప్రయాణించకుండా చైనా వాయుసేన తరచూ సమస్యలు సృష్టిస్తోంది. మరోవైపు అమెరికా స్ట్రాటజిక్ బాంబర్‌పైకి ఏకంగా చైనా ఫైటర్ జెట్ దూసుకుపోవడం సంచలనం సృష్టించింది.



# మాపై 250 కేసులు నమోదు

## అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా చూపించలేదు: ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తోన్న పార్టీ ఆమ్ ఆద్మీ అని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. 11 యేళ్లలో తమ పార్టీనే అత్యంత ఎక్కువ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సంజయ్‌సింగ్‌లను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ వారిపైతప్పుడు కేసులు నమోదు చేశారు. కానీ అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా గుర్తించలేదు అని అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈరోజు ఎంతో సంతోషకరమైన రోజు అయినా సిసోడియా, సత్యేంతర్‌జైన్, సంజయ్‌సింగ్‌లు ప్రస్తుతం ఇక్కడ లేకపోవడం బాధగా ఉందన్నారు. వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ వారు తొలొగ్గలేదు. వారి కుటుంబాలు కూడా వెన్నంటి నిలబడ్డాయి. తప్పుడు కేసులు నమోదు చేసి విపక్షనేతలను విచ్ఛిన్నం చేయాలని బిజెపి కోరుకుంటోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారికి తలవంచని మా నేతలను చూస్తుంటే గర్వంగా ఉంది అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసన
## చండీగఢ్‌లోకి రాకుండా సరిహద్దులు మూసివేత

**చండీగఢ్, నవంబర్ 26:** పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసనకు దిగుతున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన భారీ నిరసనకు మూడేళ్లయిన సందర్భంగా ఆ తరహా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. రైతులు పెద్ద సంఖ్యలో చండీగఢ్‌కు తరలివెళుతున్నారు. పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం సంయుక్త కిసాన్ మోర్చా మూడు రోజుల నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో రైతులు వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో చండీగఢ్‌కు ప్రయాణమయ్యారు. మొహాలీలోని గురుద్వారా అంబ్ సాహిబ్ వద్దకు వారంతా చేరనున్నారు. సోమవారం భారీ ర్యాలీగా అక్కడి నుంచి చండీగఢ్‌కు వెళ్లనున్నారు. మూడు రోజుల నిరసన తర్వాత తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంజాబ్ గవర్నర్, ఆ రాష్ట్ర సిఎంకు సమర్పించనున్నారు. మరోవైపు రైతులు చండీగఢ్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకునేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పంజాబ్, చండీగఢ్, హర్యానా సరిహద్దులను ఆయా రాష్ట్రాల పోలీసులు మూసివేశారు. కాగా, రెండేళ్ల కిందట రైతులు చేపట్టిన చారిత్రక నిరసన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో చండీగఢ్‌లో నిరసన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వైభవంగా దివ్య తిరుకళ్యాణం



ఆగిరిపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు కృత్తికా దీపోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి కల్యాణమూర్తులకు స్నపన తిరువంజనం అలంకరణ విశేషాలు నిత్య హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ భూ నీలా సమేత వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవం గరుడోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. జ్వాలాతోరణం కొరకు ఆలయంలోని మెట్లను ముస్తాబు చేశారు . శివాలయాల్లో జ్వాలాతోరణం స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో, మెట్ల కోనేరు వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. శివాలయంలో భక్తులు వత్తులు వెలిగించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దేవులపల్లి కృష్ణవేణి సుబ్బలక్ష్మి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో నిండిపోయిన శివాలయాలు. .

అత్తిలి – నవంబర్ 26( ప్రభాత వార్త): అత్తిలి మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కళకళలాడాయి . తెల్ల వారు ఝామునుండి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అత్తిలి లో ప్రసిద్ధి చెందిన ఉమా సిద్దేశ్వరస్వామి కి భక్తులు రుద్రాభిషేకం , అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణం లో గల సూర్య భగవానునికి అభిషేకం , అర్చనలు జరిపారు. గురు స్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పుష్పాలతో వివిధ దేవతా మూర్తులను తీర్చుదిద్దారు. ఆలయ అర్చకులు ఐలూరి రాజశేఖర శర్మ , సిద్దేశ్వర శర్మ , సాయి ఆధ్వర్యంలో సాయంత్రం కార్తీక జ్వాలాతోరణం వెలిగించారు. సిద్దేశ్వరస్వామి ని పల్లకిలో ఉంచి జ్వాలా తోరణం చుట్టూ ఊరేగించారు. భక్తులు స్వామి వారి గడ్డి కోసం ఎగబడ్డారు. .సహస్ర దీపాలంకరణ సేవ : :ఈడూరు లో గల వరాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శిఖరంపైన 15 కేజీ ల హారతి కర్పూరం తో శిఖర హారతిని ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో 4 గురికి తీవ్రగాయాలు :ఒకరి పరిస్థితి విషమం





.అత్తిలి – నవంబర్ 26( ప్రభాత వార్త ): అత్తిలి బస్సు స్టేషన్ ఎదురుగా జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉనికిలి గ్రామం నుండి బస్సు లెక్కించటానికి పెన్మత్స సురేష్ రాజు మోటార్ బైక్ పై ఉప్పల పాటి పార్వతిని బస్సు స్టాండ్ వద్దకు తీసుకు వస్తున్నాడు. బస్సు స్టాండ్ వద్దకు వస్తున్న మోటార్ సైకిల్ ను ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో వారు పడిపోయారు. ట్రాక్టర్ను డ్రైవర్ అదుపు చేయలేక పక్కనే ఉన్న ఫర్నీచర్ దుకాణం పైకి దూసుకు పోవటంతో అక్కడ కూర్చున్న ఇరువురు మహిళలను కూడా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఇరువురు మహిళలు తీవ్రంగా గాయపడటంతో పాటు షాప్ ముందుగా షెడ్ స్తంభం విరిగిపోయింది. .ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను 108 అత్యవసర వాహనంలో తణుకు తరలించారు. వీరిలో పార్వతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కేసు దర్యాప్తు చేస్తున్న అత్తిలి ఎస్ .ఐ. వి. రాంబాబు తెలిపారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. ట్రాక్టర్ ఈడూరు గ్రామానికి చెందినదిగా తెలిపారు.

## యువగళం పాదయాత్రకు తరలి రండి – ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాతవార్త పాలకొల్లు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు టిడిపి, జనసేన శ్రేణులు తరలిరావాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్ర సోమవారంనుంచి రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు ఉదయం 7 గంటలకు చించినాడ ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు రావాలని కోరారు. అక్కడినుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా లోకేష్ పాదయాత్రలో పాల్గొందామని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుంది : హోంమంత్రి తానేటి వనిత



ప్రభాతవార్త–ఏలూరు : రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్.అంబేద్కర్, డా. బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం కోసం జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొవ్వలి గ్రామం దళితవాడలో ఎమ్మెల్సీ పందుల రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన డా. బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు, గ్రామ కచేరి చావడి ప్రారంభోత్సవాలకు హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం రోజున డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ తమ చేతులమీదుగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుగుతుంటే కొవ్వలి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణతో రెండు పండుగలు జరుగుతున్నాయన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడం కోసం డా. బీఆర్ అంబేద్కర్, డా.బాబూ జగజ్జీవన్ రామ్ వంటి మహనీయులు అహర్నిశలు కృషిచేశారన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం రూపుదిద్దుకుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు కూడా పొందిదన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతోనే దళితులకు, బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయం ఇలా అన్ని రంగాల్లో అవకాశాలు లభించాయన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. దళిత మహిళలైన తమకు రాష్ట్ర హోంమంత్రి పదవి ఇచ్చారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలు అని ముఖ్యమంత్రి జగన్ దళిత, బలహీన వర్గాలకు సముచిత రాజకీయ స్థానం కల్పించారన్నారు. మహిళలకు కూడా చేయూత వంటి పథకాలతో మహిళా సాధికారత వైపు పయనిస్తున్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంతగా ప్రతి వర్గానికి అండగా ఉంటూ దళిత వర్గాల ఉన్నతికి జగనన్న ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా కొవ్వలి గ్రామంలో గాంధీనగరం పెట్రోల్ బంక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి హోంమంత్రి తానేటి వనిత పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జై బీమ్ యూత్ ఆధ్వర్యంలో దాదాపు 2 కి.మీ మేర బైక్ ర్యాలీతో డప్పులతో, బాణా సంచాతో హోంమంత్రికి ఘనస్వాగతం పలుకుతూ దళితవాడకు తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ పందుల రవీంద్ర తమ దృష్టికి తీసుకొచ్చిన గ్రామ సమస్యలపై తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హోంమంత్రి తానేటి వనిత హామీ ఇచ్చారు.



అత్తిలి శివాలయం లో కార్తీక జ్వాలాతోరణం  ప్రభాతవార్త అత్తిలి

# ప్రతిభగల విద్యార్థులకు వరం రాయల్ క్లబ్

## - 142 మంది విద్యార్థులకు ఏడు లక్షలు స్కాలర్షిప్
## - 50 మంది దాతల గొప్ప మనసు



ప్రభాతవార్త నరసాపురం : రాయల్ క్లబ్ వారి "స్కాలర్షిప్ మహోత్సవం" ద్వారా ప్రతిభ గల విద్యార్థులకు చేయూతగా ఆర్థికసహాయ కార్యక్రమం నర్సాపురంలోని శ్రీ గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగ కళ్యాణ మండపం లో ఆదివారం రాత్రి జరిగింది. "స్కాలర్షిప్ మహోత్సవం" ద్వారా ప్రతిభ గల విద్యార్థులకు చేయూతగా ఆర్థిక సహాయం కార్యక్రమాన్ని రాయల్ క్లబ్, నర్సాపురంశాఖ ఆద్వర్యంలో నిర్వాహించారు. ఈ కార్యక్రమం ద్వారా 50 మంది దాతలనుండి సేకరించిన సుమారు ఏడు లక్షల రూపాయలతో 142 మంది ప్రతిభ గల విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికీ ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందచేసారు. ఇందులో సింహబాగంగా తులసీ రామచంద్ర ప్రభు లక్ష రూపాయల చెక్కులను, డా. ఇలపకుర్తి సూర్య ప్రకాష్ చెరో లక్ష రూపాయల ఫండ్ ను ఇవ్వగా, డా. చినమిల్లి సత్యనారాయణ రావు ఇద్దరి కుమారులు చినమిల్లి శ్రీనివాస్, డా. చినమిల్లి శ్రీకృష్ణ అప్పాజీ కలిపి ఒక లక్ష రూపాయల ఫండ్ ను, గంటా భాస్కర్ రావు శ్రీమతి ఝాన్సీ దంపతులు ఒక లక్ష రూపాయలు, మిగిలిన దాతలు విరాళాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ నర్సాపురం శాఖ అద్యక్షులు మరియు శ్రీ వై.యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు ఓపెనింగ్ రిమార్క్స్ గా మాట్లాడుతూ, భావిభారత పౌరులైన విద్యార్థిని, విద్యార్థులు తమ శక్తీ సామర్థ్యాలను, వ్యక్తిత్వవికాశమును పెంపొందించుకుని వారి క్రమశిక్షణ తో జీవితాన్ని సక్రమమైన బాటలో నడిపించుకొని జీవితంలో అగ్ర స్థానంలో ఉండేటట్లుగా ప్రతిభ గల విద్యార్థులకు రాయల్ క్లబ్ చేయూత నిలు స్తుందని, ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక పరిస్థితులు అడ్డు పడుతున్నాయని, అటువంటి వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా రాయల్ క్లబ్ ద్వారా అందిస్తున్న ఉపకార వేతనాలు బాగా ఉపయోగ పడతాయన్నారు. సమాజం ఆరోగ్యం గా ఉండాలంటే మంచి విద్య, వైద్యమే కారణమని అన్నారు. అంతేకాకుండా డా. చినమిల్లి మాట్లాడుతూ గుంటూరు తులసీ సీడ్స్ చైర్మన్, దానశీలి, తులసీ రామచంద్ర ప్రభు ఈ కార్యక్రమానికి విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని




## శేరేపాలెం మల్లవరం రోడ్డుకు 2.70 కోట్లు



నరసాపురం రూరల్ కొప్పర్రు ప్రభాతవార్త: సంక్షేమం అభివృద్ధి రెండు రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని కొప్పర్రు గ్రామం పంట కాలువ వద్ద కొప్పర్రు శేరేపాలెం నుండి మల్లవరం లంక వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డుకి కొప్పర్రు మంగళ గొట్టిపాలెం వయ రుస్తుం బాధ వరకు రూ:2.70, కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి నిధులతో నిర్మించే బీటీ రోడ్డు పనులనుకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్లకు నిధులు మంజూరు చేసుకున్న అనతి కాలంలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టటం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ప్రయారిటీలో నరసాపురం నియోజకవర్గంలో ఉన్న పూర్తి స్థాయి రోడ్లకు రూ:80, కోట్లతో.. 18, రోడ్లకి నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో కొన్ని రోడ్లు పూర్తి చేసుకోగా కొన్ని రోడ్లు పనులు మొదలుపెట్టి పనులు జరుగుతున్నాయని.. కొన్ని టెండర్ల ప్రక్రియలో ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆరు సంవత్సరములకు ఒకసారి రోడ్లు నిర్మించడం జరుగుతుందని ఈ రోడ్లు వేసి పది సంవత్సరములు పైగా అయ్యిందన్నారు. మళ్లీ ఈ ప్రభుత్వంలో పూర్తిస్థాయి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒకపక్క సంక్షేమ ఒకపక్క అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు వల్ల కానీ ఎవరు మెప్పు మంచి పొందాలని కానీ అభివృద్ధి పనులు చేయటం లేదని ఆయన అన్నారు. ఎలక్షన్లలో ప్రజలు మాకు ఓట్లు వేసి గెలిపించారు.. ప్రజలకు సంబంధించి ఏ సమస్య ఉన్న తక్షణం స్పందించి అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందించే బాధ్యత మా ప్రభుత్వముపై ఉందని ఆయన అన్నారు. కొప్పర్రు పెద్ద పేట లిఖితపూడి రోడ్డు పూర్తి చేయటం జరిగిందన్నారు. లింకు రోడ్లు కూడా పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఇలా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి ప్రేయారిటీగా నిధులు ఖర్చు చేస్తున్నా మని ఆయన అన్నారు. ఈ పనులు అన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జెడ్ పి టి సి బొక్క రాధాకృష్ణ, మైలా బత్తుల శ్రీను ,వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి జేమ్స్,ఆర్ అండ్ బి డి ఇ జి వి ఎస్ కిరణ్ కుమార్,ఎంపీటీసీలు బద్దం శాంత కుమారి, వలవల ఏసుబాబు, ప్రజా ప్రతినిధులు అందే కవి కుమార్ పోలిశెట్టి గోపి,దావీ బ్రహ్మాజీ ,బాబా, పులకండ రామకృష్ణ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలకు ఊపిరి రాజ్యాంగమే-న్యాయ విజ్ఞాన సదస్సు




నరసాపురం ప్రభాతవార్త :"అన్ని చట్టాలకు మూలాధారం భారత రాజ్యాంగమేననీ, రాజ్యాంగానికి లోబడే అన్ని చట్టాలు రూపొందించబ డతాయనీ, చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగి మసలుకోవాలని, ఉచిత న్యాయ సహాయానికి మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించాలని, వరకట్నం తీసుకున్నా, ఇచ్చినా నేరమేనని, వరకట్నం అనే మహమ్మారిని సమాజం నుండి తరిమి వేయాలని" నరసాపురం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వరకట్న వ్యతిరేక దినోత్సవం మరియు న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్ జైలు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా న్యాయమూర్తి ముద్దాయిలతో రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. అనంతరం ముద్దాయిలకు అందుతున్న భోజనాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, బళ్ళా శ్రీహరి, నక్కా ఆనందబాబు, సబ్ జైలు ఉచిత న్యాయవాది శిరీష తదితరులు పాల్గొన్నారు. జైలు సూపరింటెండెంట్ అప్పారావు వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

## రామకోటయ్య రాజకీయ కార్యాలయం ప్రారంభం

నూజివీడు /చాట్రాయి, నవంబర్ 26, ప్రభాతవార్త : నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు కార్యాలయాన్ని ఆదివారం నూజివీడులో సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా రాజకీయాల కోసమే ఎన్నికల వరకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. మరో ఆరు మాసాల్లో ఎన్నికలు వస్తున్నందున తనకు ప్రధాన పార్టీల నుండి టికెట్ రాకపోయినప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. అందువల్లే ముందుగానే రాజకీయ కార్యాలయాన్ని ప్రారంభించానని ఎన్నికల బరిలోంచి వెనక్కి తగ్గే ప్రశక్తి లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తన పర్యటన పూర్తి అయిందని తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. ప్రతి మండలంలో భారీ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలో అందరు ప్రజలను కలవాలనే ఆలోచనతో ఉన్నట్టు ఆయన వివరించారు.



ఈ కార్యక్రమంలో పసుపులేటి జగన్, గోళ్ళ సురేష్, కారంగుల చినబాబు, అత్తనూరి సుబ్బారెడ్డి, మేకల చందు, కొమ్ము సుజనరావు, కె. నాగమల్లేశ్వరరావు,కొమ్ము ఆనందం, దారా సుందరం తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళ చెరువులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కామవరపు కోట, నవంబర్ 25, ప్రభాతవార్త. :వికసిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం మండలంలోని కళ్ళచెరువు, పోలాసి గూడెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ వంటేద్దు యేసు వరప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్నదే ఈ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం ఉజ్వల దీపం పథకంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.శ్రీదేవి, కళ్ళ చెరువు సర్పంచ్ నవుడు శ్రీదేవి, ఉప సర్పంచ్ కోడూరు రవి కిరణ్, యు పి ఆర్ డి మరీదయ్యా,



అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిక



నిడమర్రు, నవంబరు 26, ప్రభాతవార్త : నాయీ బ్రాహ్మణ సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి లంక రాంబాబు ఆదివారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ధర్మరాజు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ రాంబాబు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జనసైనికులు పాల్గొన్నారు.

# నిడమర్రులో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నిడమర్రు, నవంబరు 26, ప్రభాతవార్త : నిడమర్రులో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనికొండ ఆదిలక్ష్మిలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం మనదని పేర్కొన్నారు. నాడు అంబేద్కర్ కృషి ఫలితమే నేటి భారత రాజ్యాంగమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్చారావు, క్రొవ్విడి గ్రామ సర్పంచ్ దాసే ఝాన్సీ, ఉప సర్పంచ్ ధనుకొండ బుజ్జి, నాయకులు ఎండి.షకీల్, గొట్టుముక్కల విశ్వనాథరాజు, బి.కన్నబాబు, ముత్యాల సత్యనారాయణ, బుంగా సారథి, పెద్దబ్బులు, గాదె శంకరం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అర్పించే ఘన నివాళి.

నిడదవోలు నవంబర్ 26 (ప్రభాతవార్త) కేంద్రంలోని మనువాద మతోన్మాద శక్తులు బిజెపి ప్రభుత్వం నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం రాజ్యాంగ పరిరక్షణే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అర్పించే ఘన నివాళి అని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వాల రాంబాబు అన్నారు. నిడదవోలులో జై భీమ్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 73వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం దేశానికి పునాదిగా ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న జాతికి అంకితం చేసిన రోజని దళిత గిరిజనులు మైనార్టీలు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం



భవిష్యత్తు రాజ్యాంగ పరిరక్షణ పైనే ఆధారపడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూరుగోపు నాని టి సర్వేశ్వరరావు ఎం రాజేష్ కే అశోక్ ఎన్ లెనిన్ యు మోషే జి నందు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభగల విద్యార్థులకు వరం రాయల్ క్లబ్

రామచంద్ర ప్రభు గుంటూరు లో కృష్ణదేవరాయ పేద, బలహీన వర్గాల సహాయనిధి నుండి ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తం గా అనేక మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లతో ఆర్థిక సహాయం చేస్తున్నారు అని కృష్ణదేవరాయ సేవా సంస్థ ముఖ్య ఉద్దేశం "పేద విద్యార్థులకు చేయుతనిద్దాం - దేశ పురోగతికి పాటు పడదాం" అనే ముఖ్య ఉద్దేశం తో పనిచేస్తుంది అని తులసీ రామచంద్ర ప్రభు ని కొనియాడారు. మాజీ మంత్రి, కొత్తపల్లి సుబ్బరాయుడు మాట్లాడుతూ భూమి, ఆస్తులు కన్నా విద్యా పరంగా చదువుకున్న పిల్లలు ఉన్న కుటుంబాలు బాగా అభివృద్ధి చెందుతున్నారని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానాలను సాధించాలి అన్నారు. రాయల్ క్లబ్, నర్సాపురంశాఖ ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయి అని అందుకు రాయల్ క్లబ్ పాలకవర్గ సభ్యులను ముఖ్యంగా డా. చినమిల్లి సత్యనారాయణ రావును సుబ్బరాయుడు అభినందించారు. మరో విశిష్ట అతిధి మధుర్ శ్యామ్ దాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు పట్ల శ్రద్ధ కల్గి ఉండాలని అంతే కాని చెడు అలవాట్లకు బానిసలూ కాకూడదని, చదువుల్లో పోటీ ఉన్నప్పుడే మంచి ఫలితాలుంటాయన్నారు. దేశ నిర్మాణంలో యువత కీలకం అని, విద్య వంతులైన పౌరులతోనే ఇది సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి దేశం మెచ్చేవారిగాను, దేశానికి ఇచ్చే వారిగా ఎదగాలన్నారు. ప్రత్యేక అహ్వానితులుగా గుంటూరు తులసీ సీడ్స్ చైర్మన్, దానశీలి, శ్రీ తులసీ రామచంద్ర ప్రభు హాజరుఅయి మాట్లాడుతూ చదువు ద్వారానే జ్ఞాన సముపార్జన, ఆర్థిక సముపార్జన జరుగుతుంది అని అప్పుడు మాత్రమే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చును అన్నారు. జీవితాలను మార్చే శక్తి విద్యతోనే సాధ్యమని అన్నారు. తను చదువు కొంటున్న రోజుల్లో కొంతమంది దాతలు ఇచ్చిన స్కాలర్షిప్ లతోనే ఇంజనీరింగ్ చదువు కున్నానని అందుకు ప్రతిగా ఈ బిజినెస్ లో వచ్చిన లాబాలతో కృష్ణదేవరాయ పేద, బలహీన వర్గాల సహాయనిధి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్షిప్ లతో ఆర్థిక సహాయం చేస్తున్నాను. మా సంస్థ ద్వారా స్కాలర్షిప్ తీసుకొని చదువు కొన్న ఎంతో మంది వారి జీవితంలో స్థిరపడి వారికీ వచ్చే జీతంలోనుంచి ప్రతి సంవత్సరం కొంత డబ్బును కృష్ణదేవరాయ సహాయనిధి కి ఇస్తున్నారు తద్వారా మరింత ఎక్కువ మంది విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇస్తున్నాము. మనం ఒకరికి పంచటంలో ఉన్న ఆనందం తీసుకోవడం లో ఉండదు, అది విద్య అయినా, సంపద అయినా. విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా నా జీవితంలో సంతృప్తిని పొందుతున్నాను అని అన్నారు. విద్యార్థులు భావిభారత పౌరులుగా జాతీయాభివృద్ధిలో బాగస్వాములు కావాలని, దేశ ప్రగతికి కృషి చెయ్యాలని సందేశమిచ్చారు. గౌరవ అతిధిలుగా రాయల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్, పేటేటి పుల్లయ్య మాట్లాడుతూ క్లబ్ ఆక్టివిటీస్ గురించి తెలియ చేసారు. మరో గౌరవ అతిధి, రాయల్ క్లబ్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ సుంకర కృష్ణ మాట్లాడుతూ క్లబ్ చేస్తున్న సేవాకార్యక్రమాల వలన విద్యార్థుల అభివృద్ధిచెంది తద్వారా సమాజాఅభివృద్ధి జరుగుతుంది అని ప్రసంగించారు. ఆర్.వి. సుబ్బరావు మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫండ్ ను ఇచ్చిన దాతలకు దన్యవాదములు తెలియచేస్తూ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను తెలియచేసారు. డా. ఇ.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తులసి రామచంద్ర ప్రభు చేస్తున్న సేవలను కొనియాడారు. క్లబ్ కోశాధికారి కోటిపల్లి వీర వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేసారు. ఈ కా ర్యక్రమంలో గంటా ఝాన్సీ కోటిపల్లి సురేష్, దాసరి శ్రీను, కోటిపల్లి బ్రమ్మానందం, కటకంశెట్టి నారాయణరావు, డా. మట్లపూడి సత్యనారాయణ, వై ఎన్ కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ తదితరులు మరియు క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బైబిల్ పోటీలు

అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ):తణుకు క్రిస్టియన్ యూత్ నిర్వకులు మురాల సుధాకర్ అధ్వర్యంలో 24 సంవత్సరాల వార్షికోత్సవ వేడుక సందర్భముగా నియోజకవర్గము నందు గల మందిరాల పిల్లలకు బైబిల్ పరీక్ష, పాటల పోటీలు, వచన పఠనం మొదలైన అంశాలతో పోటీలు నిర్వహించారు. విజేతలకు డిసెంబర్ నెల 5 న జరిగే టి సి వై క్రిస్మస్ వేడుకలో బహుమతులు అందచేయటం జరుగుతుందని కన్వీనర్ సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నిరీక్షణరాజు , టౌన్ లూథరన్ చర్చ్.పి. జయరాజు, యూసీ ఏ అధ్యక్షులు మనోజ్ బాబ్, యూసీ ఏ కార్యదర్శి బ్లెస్సింగ్ రాజు ,యూసీ ఏ కోఆర్డినేటర్, బ్రెన్ హాం,టివైకో. కన్వీన సి ర్స్ లలిత కుమారి పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర కార్యక్రమానికి తణుకు టీడీపీ నేతలు

అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర కార్యక్రమానికి తణుకు టీడీపీ నేతలు .అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ):లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే 27 న ప్రారంభించనున్న సందర్బంగా తణుకు నియోజక వర్గం నుండి కార్ల ర్యాలీ పొదలాడ వెళుతుందని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. పొదలాడ గ్రామం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలియ జేస్తామన్నారు.

# ఘనంగా 74వ రాజ్యాంగ దినోత్సవం

ముదినేపల్లి. నవంబర్ 26( ప్రభాతవార్త). ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ ముదినేపల్లి రాష్ట్ర దళిత సంఘాల కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసిన రాష్ట్ర మాల మహానాడు అండ్ అనుబంధ సంఘాల అధ్యక్షుడు డాక్టర్ సేవ నాగ జగన్ బాబురావు. అనంతరం బాబురావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం 74వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మరి. నవంబర్ 26 రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు శుభాకాంక్షలు అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యం అంటూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలని బాబురావు అన్నారు. రాష్ట్ర మాల మహానాడు విద్యార్థి విభాగం అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ 74 వ రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ గారు తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాసిన రాజ్యాంగానిఈ దేశ ప్రజలందరూ గౌరవించాలని విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గూట్ల. పౌలు, ఏసు పోగు. దానియేలు, అందుగుల. ప్రతాప్ కుమార్, కోటే. సోమేశ్వరరావు, చీలి లావణ్య , మహిత.అందుగుల, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన జిల్లా కార్యదర్శి భజంత్రీ మున్సిపల్ వర్కర్స్

చింతలపూడి ప్రభాకర్ నవంబర్ 26.... మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చింతలపూడి ఎంపీడీవో ఆఫీసు ముందున్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొనపాముల విఘ్నేశ్వర రావు ఏఐటీయూసీ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి బాబు




వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


# డా.అంబేద్కర్ పేద బడుగు వర్గాల కోసం ఎంతగానో శ్రమించారు



పెనుమంట్ర, నవంబర్-26, ప్రభాతవార్త:: డా.అంబేద్కర్ పేద బడుగు వర్గాల కోసం ఎంతగానో శ్రమించారని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్ (నల్లి రాజేష్ టీమ్) అన్నారు. ఆదివారం ఆచంట మండలం కోడేరు గ్రామంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీనివాస్ డాక్టర్ బి, ర్ అంబేద్కర్ విగ్రహంనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ పేద బడుగు వర్గాల కోసం ఎంతగానో శ్రమించారని అన్నారు. ఇందుకోసం తన జీవితని దారపోశారని అన్నారు. అయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోను ఎంతో ప్రేరణ కలిగిస్తుందని అన్నారు. చిన్నప్పుడు నుండి అంబేద్కర్ ఎన్నో కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో చాలా మందికీ తెలియదని, అందువలన అయన జీవితంలోని ముఖ్య ఘట్టములును, విద్యర్థిలుకు, ప్రజలుకు తెలిసేలా స్కూల్, కాలేజీలు, ప్రభుత్వంలు అవగాహనా కార్యక్రమంలు నిర్వహించలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆచంట మండలం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు అరిగెల్లా పుల్లారావు, కోట మసెను, సరెళ్ల మోహన్, కోట చిన్నియ్య, మెడిది సతీష్, సరిపల్లి వెంకట రత్నం, సరిపల్లి నాగ మునీంద్ర రావు, దాసి శ్రీను, మెడిది కిషోర్, కోలాటి సిద్దు, మెడిద కిరణ్, మెడిది నాని, సరిపల్లి నరసింహ, కోట రాము పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ):భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అత్తిలి మెయిన్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ప్రపంచ నాయకుడని,ఆయన ఆశయాలు నెరవేర్చే విధంగా ప్రతిఒక్కరు ముందుకు సాగాలని తెలిపారు. అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ ,జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాబీబుద్ధీన్ , సోషల్ మీడియా కోకన్వీనర్ బుడితి సుజన్ కుమార్,మండల బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు ,మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ యాళ్ళ హానోక్ కుమార్ గారు,సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ ,గ్రామ సర్పంచ్ గంటా విజేత ,పార్టీ నాయకులు సబ్బితి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 28 న ఆరవల్లి లో ఆధ్యాత్మిక కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ): ఆరవల్లి లో 28 న ఆరవల్లి సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొవ్వూరి లక్ష్మి గంగిరెడ్డి కమ్యూనిటీ హాల్ లో పూజ శ్రీ రాధా మనోహర్ దాస్ ఆధ్యాత్మిక ఉపన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెలగల గోపాల రెడ్డి తెలిపారు. హిందూ సోదరి సోదరీమణులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

# లైబ్రరీలో రాజ్యాంగ దినోత్సవం

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం గ్రేడ్ వన్ గ్రంథాలయం నందు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు గ్రేడ్ వన్ లైబ్రేరియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లమిల్లి జోసెఫ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ప్రపంచ మేధావి మానవతావాది స్వయంకృషితో పైకి వచ్చినభారత రాజ్యాంగ చిత్తు ముసాయిదా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి జీవిత చరిత్ర భారత రాజ్యాంగ విశిష్టతను గూర్చి కూ లం కుశంగా వివరించారు. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ...బాధ్యత గల పౌరులుగా మెలుగుదాం.... రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపినారు తదనంతరం భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రెటరీ సుధీర్ మోహన్ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

# మద్దిలో సువర్చలా హనుమద్ కళ్యాణం


జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం వద్ద కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ అర్చక స్వాములు సువర్చలా హనుమద్ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. తొలుత ఆయనకు ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంపై ప్రత్యేక పూజలతో అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసి, అర్చక స్వాములు కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా జరిపించారు. ధర్మప్రచారంలో భాగంగా మాధురి ఆర్కెస్ట్రా (విజయవాడ) వారిచే



భక్తిగానామృతం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని అన్నదాన సత్రంలో స్వీకరించారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి - ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : భారత పౌరునిగా ప్రతీ వ్యక్తి రాజ్యాంగాన్ని గౌరవించాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎలీజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ప్రతీ ఏటా నవంబరు 26వ తేదిన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేశారని, అంబేద్కర్‌కు జగన్ శిష్యుడిగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. జగన్ మంత్రివర్గంలో ఐదుగురు ఎస్సీలకు, 11మంది బీసీలకు, ఒక ముస్లీం, ఒక ఎస్టీకి మంత్రి పదవులిచ్చిన వ్యక్తి అని కొనియాడారు. అలుగు ఆనంద శేఖర్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, మండల, పట్టణ వైసీపీ అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్లు నేకూరి కిషోర్,



సంకు సురేష్, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, ఉన్నమట్ల జీవన్, వెంపా ఐజీ, బత్తిన చిన్న, గూడపాటి రాధాకృష్ణ, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, చిప్పాడ వెంకన్న, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ అక్బర్, చలమాల శ్రీనివాస్, వాసా రామకృష్ణ,కఠారి సీతా రాంబాబు, సీఐ రమేష్, ఎస్సై మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన 'కరాటం'

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై మంత్రితో మాట్లాడారు. ఆయన వెంట వైసీపీ డాక్టర్స్ వింగ్ కార్యదర్శి కఠారి సీతారాంబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, చిన్నంవారిగూడెం సర్పంచ్ బుద్దాల రాజు, మల్నీడి బాబి తదితరులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా కృష్ణ ఎంపిక



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన దాకారపు కృష్ణ సేవలకు ప్రోత్సాహకరంగా రోటరి జిల్లా3020 నుంచి మరో గౌరవం దక్కింది. రాబోయే 2024-25 సేవా సంవత్సరంలో జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా దాకారపు కృష్ణను ఎంపిక చేసినట్లు ప్రస్తుత గవర్నర్ ఎలక్ట్ ఎం.వెంకటేశ్వరరావు ప్రకటించి, ఈ మేరకు సమాచారాన్ని కృష్ణకు పంపారు. అసిస్టెంట్ గవర్నర్‌గా దాకారపు కృష్ణ జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, ఏలూరు, నిడదవోలు సెంట్రల్, నిడదవోలు మిడ్ టౌన్‌లకు మొత్తం ఆరు క్లబ్‌ల పరిధిలో తమ బాధ్యతలు నిర్వర్తిస్తారని వెంకటేశ్వరరావు నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దాకారపు కృష్ణ రోటరీకి సేవలను ప్రస్తుతిస్తూ అసిస్టెంట్ గవర్నర్‌గా ఎంపిక కావడం జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్‌కు గర్వకారణమని, ఆనందదాయకంగా ఉందని చార్టర్ కార్యదర్శి ఎంఎస్.రామారావు, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు రొంగల దేవీప్రసాద్, బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌తో కూడిన కార్యవర్గం సభ్యులు అభినందించారు. దాకారపు కృష్ణ అసిస్టెంట్ గవర్నర్‌గా మరింతగా రాణించడం ద్వారా సమాజానికి ఇతోధికంగా మరిన్ని సేవలు రోటరీ నుంచి అందించాలని జంగారెడ్డిగూడెం రోటరీ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీయుడబ్ల్యుజే నూతన కార్యవర్గంలో జంగారెడ్డిగూడెంకు చోటు






జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయుడబ్ల్యుజే) నూతన కార్యవర్గంలో జంగారెడ్డిగూడెంకు ప్రాధాన్యత లభించింది. జిల్లా అధ్యక్షుడిగా కేపీకే.కిషోర్, ప్రధాన కార్యదర్శిగా వికే.కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా కే.వెంకట్ (విశాలాంధ్ర)లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కేవీ.రమణరావు (వార్త), ఎం.గంగరాజు (గోపీకృష్ణ), ఎల్‌వీ.నాగకుమార్ (స్టేట్ టైమ్స్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో స్థానం పొందిన పాత్రికేయులను ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వాసా సత్యనారాయణ, ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర కమిటి సభ్యుడు డివి.భాస్కరరావు, యూనియన్ సభ్యులు శనివారం అభినందించారు.

# సోమేశ్వర స్వామి, పార్వతి, అన్నపూర్ణమ్మ అమ్మవార్ల దర్శనం సర్వత్ర శుభకరం

భీమవరం నవంబర్ 26 ప్రభాతవార్త : పంచారామాలలో ఒకటైన భీమవరం గునుపూడి సోమేశ్వర స్వామి ఆలయంలో స్వయంగా చంద్రుడు శివలింగాన్ని ప్రతిష్ఠించారని, అందుకే సోమేశ్వర స్వామి, పార్వతి, అన్నపూర్ణమ్మ అమ్మవార్లను దర్శించుకుంటే సర్వత్ర శుభకరమని వైసిపి యువ నాయకులు గ్రంధి రవితేజ అన్నారు. ఆదివారం ఆలయం వద్ద వేలాది మంది భక్తులకు అజ్జంపూడి బాబురావు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా ఆయన స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్తీక మాసంలో స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి వస్తున్నారని, ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి భక్తులు కూడా పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల తమ కుటుంబ సభ్యులు అన్నపూర్ణమ్మ దేవికి మొక్కుబడిలో భాగంగా



100 క్వింటాళ్ల బియ్యం కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. కాగా ఇతర భక్తులు కూడా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణం రాజు, పట్టణ వైసీపీ అధ్యక్షులు తోట భోగయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు పోలిశెట్టి దాసు, ఆలయ పాలకవర్గ సభ్యులు చెల్లబోయిన సూర్య ప్రకాష్, నాచు శ్రీవల్లి, తానాల రామకృష్ణ, నల్లం రఘు, లీల, మద్దాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జెండర్ వివక్షత పై ర్యాలీ

చాట్రాయి, నవంబర్ 26, ప్రభాతవార్త : జెండర్ వివక్షతపై మండల కేంద్రమైన చాట్రాయిలో వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం శేఖర్ మాట్లాడుతూ జండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారంలో భాగంగా నెల రోజులు పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయిన వివరించారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 1 వరకు జెండర్ హింస కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. డిసెంబర్ 2 నుండి 8 వరకు బాల్య వివాహాల అరికట్టుట, 9 నుండి 15 వరకు రక్తహీనతపై, 16 నుండి ఆడపిల్లల విద్యపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్బంగా ర్యాలీ నిర్వహించారు.

# ఆర్యవైశ్యుల వన సమారాధన

నరసాపురం రూరల్ ప్రభాతవార్త : నరసాపురం మండలం తూర్పు తాళ్ళు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా కార్తీక వన సమారాధన అత్యంత వైభవంగా జరిగినది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఇసి ఆఫీసర్స్ వి ఎన్ డైమండ్ స్టార్ నందిపాటి రామకృష్ణ ఇంటర్నేషనల్ కోశాధికారి నాగసూరి మురళి ఐఇసి ఆఫీసర్ ఘకొలపు మైధిలి మొగల్తూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతపల్లి బాబాలు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సమయమంతుల సర్వేశ్వరరావు. కోట్లసుధాకర్ వాసవి క్లబ్ అధ్యక్షులు శిరం నాగేశ్వరరావు కార్యదర్శి కోట్ల వెంకట సత్యనారాయణ. శిరం పెద్దిరాజు. రాంబాబు.రమేష్.బ్రహ్మం. కంచర్ల సోనీ. పల్లపోతు రాము మొగల్తూరు మండల కార్యదర్శి మానేపల్లి చిన్న కంచర్ల రాజగోపాలరావు. కోట్ల బాపన్న. పువ్వాడ సుబ్బారావు. శేట్. కోట్ల సత్యనారాయణమూర్తి. వంకాయల రవికుమార్. శిరం రామకృష్ణమూర్తి అనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : అజయ్ బాబు



**ప్రభాతవార్త-ఏలూరు :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ బహుజన్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ మేతర అజయ్ బాబు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా ఆదివారం ఏలూరు బీసీ-2 వసతి గృహంలో ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొడక్షన్స్ సొసైటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేతర అజయ్ బాబు పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, దేశ సమగ్రత, సౌభ్రతత్వం లభించేలా రూపొందించి ప్రజలందరూ సమానంగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా భావించి ప్రతి భారతీయుడు చదివి అనుసరించడంతో పాటు రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని సూచించారు. భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దోమతోటి అబ్రహం, జయలక్ష్మి, ఫాతిమా, గంగరాజు, చుక్కమ్మ, వెన్నెల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలు ఆచరణీయం : డిపిఓ శ్రీనివాస్



ప్రభాతవార్త-ఏలూరు : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలు ఆచరణీయమని డిపిఓ తూతిక శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ఆధ్వర్యంలో డీపీఓ కార్యాలయం సిబ్బంది భారత రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్, పూజ్య బాపూజీ చిత్ర పటాలకు పూలమాలంకరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ దేశం కోసం అసువులు బాసిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ఎప్పటికి గుర్తుంచు కోవాలని గుర్తు చేసారు. భారతదేశం పుణ్యభూమని, ఈ కర్మభూమి గడ్డ మీద పుట్టడం మనందరి అదృష్టమని భారత రాజ్యాంగ స్ఫూర్తిన కొనసాగిస్తూ భారతీయులుగా దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

## నమ్మించి మోసం చేసిన నరేంద్ర మోడీ గో బ్యాక్.




భీమవరం నవంబర్ 26 ప్రభాతవార్త రాష్ట్రాన్ని నమ్మించి మోసం చేసిన నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ భీమవరంలో వామపక్షాలు నిరసన తెలియజేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి వస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిస్సిగ్గుగా పక్కన పెట్టి, ఏ మొహం పెట్టుకుని రాష్ట్రంలో అడుగు పెడుతున్నారని వామపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఆదివారం స్థానిక ప్రకాశం చౌక్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్స్ తో ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శులు బి బలరాం, కోణాల భీమారావు మాట్లాడుతూ అధికారంలోకొస్తే ప్రత్యేక హెూదా ఇస్తామని, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరానికి నిధులు ఇస్తామని, ప్రత్యేక హెూదా ఐదేళ్లు కాదు పదేళ్లు కొనసాగిస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు అన్ని విషయాలను పక్కనపెట్టి మాయమాటలు చెబుతుందని అన్నారు. తెలుగు ప్రజలు పట్ల తెలుగు రాష్ట్రాల పట్ల మోడీకి ఏమాత్రం గౌరవం లేదని స్పష్టమైందని అన్నారు. పిడికెడు మట్టి చెంబుడు నీళ్లు ఇచ్చి సెంటిమెంటుతో తెలుగు ప్రజలను మోసం చేయాలని చూసిన నరేంద్ర మోడీని తెలుగు ప్రజలు క్షమించరని అన్నారు. తెలుగు రాష్ట్రాలకే కాదు ఈరోజు దేశ ప్రజలకే తీరని అన్యాయం తలపెట్టిన మోడీని ఒక్కొక్క రాష్ట్రంలో ప్రజలు ఓడిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వ పతనం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జెఎన్వి గోపాలం బి వాసుదేవరావు, సిపిఐ జిల్లా నాయకులు మల్లుల సీతారాం ప్రసాద్, చెలబోయిన రంగారావు, సిపిఎం నాయకులు ఎం ఆంజనేయులు చెలబోయిన వెంకటేశ్వరరావు, దేగల నాగు, కృష్ణ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాకు నాయకులు దండు శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి,జనసేన కూటమిని మహిళలు దీవిస్తున్నారు: ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు,నవంబర్26,ప్రభాత వార్త: టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజలతో పాటు ముఖ్యంగా మహిళలు దీవిస్తున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. మండలం జున్నూరు గ్రామంలో ఆదివారం జరిగిన టిడిపి జనసేన కూటమి భవిష్యత్ గ్యారెంటీ ఇంటింటి కార్యక్రమం ఆయన నిర్వహించారు. టిడిపి శ్రేణులతో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరే పథకాలను వివరిస్తూ రిజిస్ట్రేషన్ చేసి బాండులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రాగానే భవిష్యత్తు గ్యారెంటీగా ప్రతి ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ 18వేలు చొప్పున, చదువు చదువుకునే ప్రతి ఒక్కరికి రూ 15వేలు చొప్పున అందిస్తామన్నారు. నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగ అవకాశాలు ఇస్తామని ఆలస్యం అయితే ప్రతినెలా 3వేలు చొప్పున సంవత్సరానికి 36 వేలు ఇవ్వబడుతుందన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద రూ 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తామన్నారు. భవిష్యత్తు గ్యారంటీలో ప్రతి ఇంటికి వెళుతుండగా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎదురొచ్చి దీవిస్తున్నారని, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేతను పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారనిఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. జగన్ పాలనలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని ఈ ప్రభుత్వ పీడ ఎప్పుడు వదులుతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రత్నరాజు, కుక్కల సత్యనారాయణ, వల్లూరి ధనుంజయ్, చొప్పల శ్రీనివాస్, ఎలకల శ్రీనివాస్, గండేటి చంద్రశేఖర్, కలిసేటి తులసి రావు, తడి అనాజి తదితర నాయకులూ పాల్గొన్నారు.

## నూజివీడులో కోలాహాలంగా వన సమారాధన వేడుకలు - మాజీ ఎమ్మెల్యే చిన్నం ఆధ్వర్యంలో.

నూజివీడు, నవంబరు26 ప్రభాతవార్త: కార్తీక వన సమారాధనలు ఆదివారం నూజివీడు పట్టణంలోని పలు ప్రాంతాలలో సందడి సందడిగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే డా. చిన్నం రామకోటయ్య ఆధ్వర్యంలో మిత్రులు మద్దతు దారులతో ఆత్మీయ సమావేశం, కార్తీక వన సమాధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ట్రిపుల్ ఐటి సమీపంలో స్నేహరైడ్స్ చిన్నారులకు మహిళలకు ఆటపాటలు, కోలాటం, సంగీత విభావరి వంటి కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయం ప్రకారం ముందుగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని సందడి సందడిగా జరిపారు. మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో చేసేందుకు సమాయుత్తమయ్యారు. ఇప్పటికే చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో తన అనుచరులతో కలిసి ప్రజలను కలుసుకుని ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు తమకు మంచి పరిపాలన అందించే ఎమ్మెల్యేను ఎన్నుకోవాలని చెబుతున్నారు. ఓటు సామాన్యుడు ఆయుధమని దాని ద్వారానే పేద ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే వీలుంటుంది అన్నారు. ఇప్పుడు పట్టించుకోకుండా సమర్థవంతం కానీ నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. నూజివీడులో తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో పలు అభివృద్ధి పథకాలను పూర్తి చేసి ప్రజలకు కనీస అవసరాలు అందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. నేడు ఆ పరిస్థితి నియోజకవర్గంలో లేదన్నారు. ఎక్కడ చూసినా పరిష్కారం కాని ప్రజా సమస్యలు, గ్రామాలలో అంతర్గత రహదారులు లేక ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు. వచ్చే ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు తమను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్య, రైతు సమస్యలు, శ్రామిక, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం రామకోటయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని చిన్నం రామకోటయ్య ప్రారంభించారు.

## అంకన్నగూడెం హత్యకేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు -ముగ్గురు నిందితుల అరెస్ట్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా పెదవేగి మండలం అంకన్నగూడెంలో శనివారం జరిగిన హత్యకేసులో నిందితులను పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేశారు. ఈ వివరాలను నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ ఏలూరు కోటదిబ్బలో వున్న పెదవేగి సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆదివారం వెల్లడించారు. పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన మరీదు సీతారామాంజనేయులు తన కుమార్తె లక్ష్మీకుమారిని అదే గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు కుమారుడు నవ్య సాయికి ఇచ్చి 3 ఏళ్ళ క్రితం వివాహం చేశాడని చెప్పారు వివాహం అయిన తర్వాత నుండి రెండు కుటుంబాల మధ్య తగాదాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం అంకన్నగూడెంలో సీతారామాంజనేయులు వెళ్తుండగా అతని అల్లుడు నవ్య సాయి కత్తితో పొడిచాడు. వియ్యంకుడు సుబ్బారావు, వియ్యపురాలు విజయకుమారి సహకరించి బాధితుడిని కదలనివ్వకుండా పట్టుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి రోడ్ మీద పడిన రామాంజనేయులును వదిలి పారిపోయారు. వారు నేరం చేశాక ఊరి నుండి పరారయ్యేందుకు ప్రయత్నిస్తుండగా పెదవేగి సీఐ కె.శ్రీనివాస కుమార్, ఎస్ఐ ఎం.లక్ష్మణ చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారని డీఎస్పీ చెప్పారు. కట్టా నవ్య సాయి (28), కట్టా సుబ్బారావు (56), కట్టా విజయలక్ష్మి (48)లను అరెస్ట్ చేశారని చెప్పారు. నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన చురకత్తిని స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ వివరించారు. మీడియా సమావేశంలో పెదవేగి సిఐ కె శ్రీనివాసకుమార్, ఎస్ఐ ఎం.లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఇరగవరంలో రాజ్యాంగ దినోత్సవం .

అత్తిలి - నవంబర్ 26( ప్రభాత వార్త ):ఇరగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినోత్సవం ఇరగవరం ఎంపిపి కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేత్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎం.పిడిఓ ఏ . శ్రీనివాస్ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. విస్తరణాధికారి పి .నరసింహ మూర్తి , ఎంపిటిసి లు , సర్పంచు. వైసీపీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న ఆమోదించటం తో ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.



అత్తిలి కుమ్మ పౌర్ణమిర వీధి లో గల ఉమా సోమేశ్వరస్వామి వారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్యోతులు వెలిగించారు. - అత్తిలి - ప్రభాత వార్త .

## ఆశా వర్కర్లులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలి




పెనుమంట్ర, నవంబర్-26, ప్రభాతవార్త: ఆశా వర్కర్లులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించి, కరోనా సమయంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు సూర్యుడు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పెనుమంట్ర సిఐటియు కార్యాలయంలో కూసంపూడి సుబ్బరాజు అధ్యక్షతన ఆశ వర్కర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10.00 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు కార్మిక కోడ్ లు రద్దు చేయాలని కోరారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని చేయాలని కోరారు. రైతు, కార్మిక సంఘం సంయుక్త పిలుపు మేరకు విజయవాడలో ఈ 27, 28 తేదీలలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రగతిశీల ప్రజాస్వామిక రాజ్యాంగ దినోత్సవం




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : భారత రాజ్యాంగంలో మానవీయ విలువలని, వాటి మూలాలను వాటి విశిష్టతను గురించి శతాధిక పుస్తకాల రచయిత డాక్టర్ బొర్రా గోవర్ధన్ వివరించారు. జంగారెడ్డిగూడెం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 74వ ప్రగతిశీల ప్రజాస్వామిక రాజ్యాంగ దినోత్సవం డాక్టర్ కోట సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గోవర్ధన్ పాల్గొన్నారు. శ్రోతలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. తొలుత బుద్ధుడు, పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కే.శివాజీ, మంత్రి వెంకటేశ్వరరావు, డాక్టర్ పవన్, డాక్టర్ కే.వజ్రకిరణ్, జేవి.రమణరాజు, ఎస్.కె.సుభాషిణి, లాయర్ కన్నబాబు, అంజన పూలే, ఎల్ఆర్.కృష్ణబాబు, చిట్రోజు తాతాజీ, మానికల వెంకటేశ్వరరావు, సిర్రా భరత్, కలపాల రాజ్‌కుమార్, ఇన్వర్టర్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు తరలి రండి : ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు (పాలకొల్లు ),నవంబర్ 25,ప్రభాత వార్త: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు టిడిపి, జనసేన శ్రేణులు తరలిరావాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్ర సోమవారం నుంచి రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు ఉదయం 7 గంటలకు చించినాడ ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు రావాలని కోరారు. అక్కడినుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా లోకేష్ పాదయాత్రలో పాల్గొందామని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.




నర్సాపురం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ నీరజ నేతృత్వంలోనూ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు : ప్రభాతవార్త నరసాపురం

## యువతకు క్రీడా పరికరాలు అందజేత



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తపన ఫౌండేషన్ ద్వారా ఆదివారం కొయ్యలగూడెం మండలంలోనిపలు గ్రామాల్లోని యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. కొయ్యలగూడెం, సరిపల్లి గ్రామాల్లో క్రికెట్ కిట్లను వంక బొత్తప్పగూడెం, కిచ్చప్పగూడెం, బోడిగూడెం, మంగపతిదేవీ పేట గ్రామాల్లో వాలీబాల్ కిట్లను స్థానిక యువకులకు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ, మండల అధ్యక్షుడ బొమ్మా బాబు చేతుల మీదుగా అందజేశారు. తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 50 క్రికెట్ కిట్లు, 150 వాలీబాల్ కిట్లను వివిధ టీమ్‌లకు అందిస్తున్నామని, తపన ఫౌండేషన్ ద్వారా యువతకు అందిస్తున్న క్రికెట్, వాలీబాల్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తపన ఫౌండేషన్ ప్రతినిధి ఆలపాటి భాస్కర్ కోరారు. తవ్వ గోపాల్, తపన ఫౌండేషన్ ప్రతినిధి ఏసుబాబు, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మేలుకో....భవిష్యత్ కాపాడుకో' పోస్టర్ ఆవిష్కరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో పోస్టర్‌ను బుట్టాయగూడెంలోని పోలవరం నియోజకవర్గ టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ఆవిష్కరించారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రతినిధి పారేపల్లి పవన్, పోలవరం నియోజకవర్గ అధ్యక్షుడు బొలగాని అఖిల్, మధ్యాహ్నపు సురేష్, రమేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి

పెనుమంట్ర, నవంబర్-26, ప్రభాతవార్త: భారత్ రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని అడ్వకేట్ కె పి ప్రభాకర్ రావు తెలిపారు. స్థానిక వివేకానంద స్కూల్ నందు రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, మొత్తం ఏడుగురు సభ్యులు రచించారాని అన్నారు. 26 నవంబర్-1949 లో అమోదిం బడినది అని తెలిపారు. ఒక్కసారి సవరణ చేయ బడినదని తెలిపారు. 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చినదని అన్నారు. రాజ్యాంగము లోని అన్ని విషయాలు తెలుసుకొని ధాని ప్రకారం అందరు నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమము లో రోటరీ అధ్యక్షులు జి లక్ష్మణ్ రెడ్డి వివేకానంద స్కూల్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 30వ తేదీన హిందూ ధర్మ పాద యాత్ర

పెనుమంట్ర, నవంబర్-26, ప్రభాతవార్త: ధర్మ పరిరక్షణార్ధం ఈనెల 30వ తేదీన ఐదు శివాలయల పాద యాత్రలు నిర్వహించబడునని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈనెల 30 తేదీ గురువారం ఉదయం గం.8-00లకు పెనుమంట్ర కనకదుర్గమ్మ గుడి వద్ద నుండి పెనుమంట్ర శివాలయం (శ్రీ ఉమాఇంద్రేశ్వరస్వామి), నత్తారామేశ్వరం శివాలయం (శ్రీ రామలింగేశ్వర స్వామి), జుత్తిగ శివాలయం (శ్రీ సోమేశ్వర స్వామి), మల్లిపూడి శివాలయం (శ్రీ అగస్తేశ్వర స్వామి), ఎస్.ఇల్లిందలపర్రు శివాలయం (శ్రీ అగస్తేశ్వర స్వామి) ఈ ఐదు హిందూ ధర్మ శివాలయాల పాదయాత్ర నిర్వహించ బడునని తెలిపారు. కావునా పురుషులు, స్త్రీలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి భోజనాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. వివరములకు కె.మోహన్ రెడ్డి-96668 35555, యన్. రామి రెడ్డి-94935 22228, జె.శ్రీనివాస రాజు-99596 96403, టి.సాయి నారాయణ రెడ్డి-83318 16566 అను నెంబర్లను సంప్రదించాలని కోరారు

## ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 26: మండలంలోని రాయకుదురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు వీరవల్లి నాగేశ్వరరావు, వేల్పూరి వెంకటాచార్యులు అధ్వర్యంలో భారత రాజ్యాంగం పై అవగాహన, పఠనా శక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించుట, రాజ్యాంగ పీఠిక చదవడం, సాంఘికశాస్త్రంకు సంబంధించి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని సమాజ హితం కోసం పాటుపడాలని, జాతీయనాయకుల ఆశయాలను గుర్తించి ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ప్రయోజకులుగా ఎదగాలని అకాంక్షించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, ఆర్.తులసీప్రదీప్, పి.గురుమూర్తి, అంగర వేణు, వి.శ్రీనివాసరాజు, కె.సూర్యవాణి, యం.అరుణ, కె.వి.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో భారత రాజ్యాంగ దినోత్సవం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం, మండలంలోనూ భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాంగే నగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నేలప్రోలు ప్రభాకరరావు, యువజన సంఘ వ్యవస్థాపకులు అమృతాల రంగ, కార్యదర్శి పఠాన్ బాజీ తదితరలుఉ పాల్గొన్నారు.

## లింగపాలెం గ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవం



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 26 జ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం లింగపాలెం శాఖ గ్రంథాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థిని విద్యార్థులచే ఆలాపించి ప్రతిజ్ఞతో గ్రంథ పాలకుడు చదివించినారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలకులు లతీఫ్ పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోటు అగ్నిప్రమాదంలో బాధితులకు పవన్ కళ్యాణ్ సాయం నష్టపోయిన వారికి ?50 వేలు చొప్పున పంపిణీ



నరసాపురం ప్రభాతవార్త : విశాఖపట్నం హార్బర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లను కోల్పోయిన బాధితులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలిచి ఒక్కోక్క బోటు యజమానికి రూ 50 వేలు చెప్పున ఇవ్వడం అభినందనీయమని జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ సభ్యులు తిరుమాని సీతా మహాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాతాడి కనకరాజు, మాజీ ఎంపిటిసి మైల వసంతరావు అన్నారు. ఆదివారం నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జన సేన పార్టీ మత్స్యకార వికాస విభాగం, అగ్నికుల క్షత్రియ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. విశాఖపట్నంలో జరిగిన బోట్ల ప్రమాదాన్ని జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగ చైర్మన్, నర్సాపురం నియోజకవర్గ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సందర్శించి అక్కడ పరిస్థితిని పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ బోట్లు కోల్పోయిన బాధిత యజమానులకు రూ 50 వేలు చొప్పున రూ 30 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేయడం పట్ల రాష్ట్రంలోని అగ్ని కుల క్షత్రియులు, మత్స్యకారులు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారు ఎవరైనా ఉన్నారంటే అది తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుదులేనని అన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో మత్స్యకారులు వివిధ రూపాల్లో లబ్దిపొందారని అన్నారు. వైసిపి పాలనలో తమ సామాజిక వర్గంలోని వైసిపి నాయకులకు ఎందుకు పనికిరాని రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి కూర్చోబెట్టడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. పవన్ కళ్యాణ్ ని పేర్ని నాని విమర్శించడం తగదన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో నిత్యావసరాలు నుంచి మద్యం వరకు అత్యధిక రేట్లను పెంచి ప్రజలను వివిధ రూపాల్లో దోచుకుని డబ్బులు సంపాదిస్తుందని అన్నారు. పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన ధనాన్ని అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు ఇచ్చారు తప్ప వైసిపి నాయకులు మాదిరిగా ఎవరిని దోచుకుని ఇవ్వలేదని అన్నారు. సమావేశంలో పెమ్మాడి కిరణ్, కొల్లు జయరాజు, బొమ్మిడి కృష్ణమూర్తి, వాతాడి రమేష్,ఓలేటి దేవి ప్రసాద్, బొడ్డు త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

# విశేష ఫలితాలనిచ్చే కార్తీక పూర్ణిమ



2023 హిందూ మత విశ్వాసాల ప్రకారం, కార్తీక పూర్ణిమ ఎంతో విశిష్టత ఉంది.

ఈ పవిత్రమైన రోజున శ్రీ మహావిష్ణువు మత్స్యావతారంలో నీటిలో నివసిస్తాడని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ పర్వదినాన గంగా నదిలో లేదా ఇతర ప్రవహించే నదిలో స్నానం చేస్తారు. మరోవైపు ఇదే త్రిపుర పూర్ణిమ అని కూడా అంటారు. ఇదే రోజునే శివు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడని పురాణాల్లో పేర్కొనబడింది. ఇదే సమయంలో లక్ష్మీదేవిని పూజించడం వల్ల సిరి సంపదలు పెరుగుతాయని చాలా మంది నమ్ముతారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన చేయడం వల్ల ఎన్నో శుభ ఫలతాలొస్తాయని, యాగం చేసిన ఫలితం లభిస్తుందని చాలా మంది విశ్వాసం.

కార్తీక పౌర్ణమి వేళ జాబిల్లి నిండుగా కనిపించడ వల్ల మనసుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది. పురాణాల ప్రకారం చంద్రుడు తమో గుణాన్ని హరిస్తాడు. అందుకే తనను పరమేశ్వరుడు తన తలపై ధరించాడు. పౌర్ణమి రోజున వచ్చే వెన్నెల ఎంతో ఆరోగ్యకరమైనది. ముఖ్యంగా కార్తీక పూర్ణిమ నాడు వెన్నెల్లో పరమాన్నం సిద్ధం చేసుకుని.. పూజలు పూర్తయిన తర్వాత ప్రసాదంగా తీసుకోవాలి. పగలంతా ఉపవాసం ఉండాలి. ఇలా చేయడం వల్ల మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోయి సుఖ సంతోషాలతో జీవిస్తారు. కార్తీక పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనదని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున శివాలయాలలో దీపారాధన చేయడం వలన ముక్కోటీ దేవతలను పూజించిన పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ రోజున మహిళలు 365 వత్తులతో ప్రీతికరంగా దీపాలను వెలిగించి తమ భక్తిని దాటుకుంటారు.



కార్తీకమాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించినా, చూసినా.. అత్యంత శుభఫలాలు అందుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అంతే కాకుండా ఈ మాసంలో చేసిన గోరంత పుణ్యకార్యం కూడా కొండంత ఫలాన్ని అనుగ్రహిస్తుంది. ఈ మాసంలో జీవనదుల్లో స్నానం. ఆచరించడం వల్ల శరీరం మనస్సు రెండూ పవిత్రమవుతాయి. కార్తీక పౌర్ణమినాడు చెప్పుకోతగ్గ అంశం దీపారాధన.. దేవుని సన్నిధిలో పవిత్రమైన తలసికోట దగ్గర బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలను వెలిగించాలి. ఆ దీపాలను కుంకుమ, పసుపు, పూలతో అలంకరిస్తే విశేష శుభ ఫలితాలు సకల సంపదలు దరిచేరతాయని ప్రజల విశ్వాసం. దీపావళి పండుగ అనంతరం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ కార్తీక పౌర్ణమి కార్తీక పౌర్ణమినాడు శివాలయాలలోగానీ, వైష్ణవాలాయంలోగానీ దీపాలు వెలిగించాలి. ఆలయ గోపుర ద్వారం వద్దగానీ, దేవుడి సన్నిధిలోగానీ, ఆలయ ప్రాంగణంలోగానీ దీపాలు వెలిగించిన వారి పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది. కార్తీక మాసంలో వచ్చే పున్నమి దాలా పవిత్రమైనది. అందుకే ఈ రోజున పూజలు, అభిషేకాలు, వ్రతాలు, దీపారాధనలతో గృహాలు, దేవాలయాలు,కళకళలాడుతూ ఉంటాయి. కార్తీకమాసం అన్ని దేవాలయాలలో వెలిగించిన దీపాల వరుస చూస్తుంటే ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా హృదయానందకరంగా ఉంటుంది. కార్తీక దీపం వెలిగించడం అంటే అదృష్టలక్ష్మికి ఆహ్వానించడమే ఈ రోజు పగలంతా ఉపవాసం ఉండి. సాయంత్రం శివుడికి అభిషేకించి మారేడు దళాలతో పూజించి, నైవేద్యం సమర్పించాలి.

- కాయల నాగేంద్ర.

# చలిలోచర్మం జాగ్రత్త



వాతావరణానికి తగినట్లుగా చర్మం స్పందిస్తుంది. చలి గాలులు వీచేట ప్పుడు చర్మం కుచించుకుపోతుంది. ముఖంపై ముడతలు మొదలవుతాయి. పొడిగా, పలిగినట్లుగా మారు తుంది. ఇలా కాకుండా తాజాగా ఉండేలా ముఖాన్ని సంరక్షించు కోవాలంటే సౌందర్య నిపుణులు ఇంట్లోనే చేసుకునే కొన్ని మాయిశ్చరైజర్లను చెబుతున్నారు. త్వరితగతిన చర్మాన్ని మెరిపించే వీటిని సులువుగానూ తయారు చేసుకోవచ్చు.

- కోడిగుడ్డు పసుపుసొనను ఓ గిన్నెలో విడిగా తీసుకోవాలి. అందులో చెంచా నిమ్మరసం, రెండు చుక్కల అవకాడో నూనె, చిటికెడు సీసాల్ట్ వేసి మిక్సీలో మయోనైజ్‌ను తయారుచేసుకోవాలి.
- మాయిశ్చరైజింగ్ గుణా పుష్కలంగా ఉండే దీన్ని రెండు చెంచాలు తీసుకుని చెంచా బేబీ ఆయిల్‌ను కలిపి ముఖానికి రాసి మర్దనా చేయాలి. 20 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకుంటే పసిపిల్లల చర్మంలా మృదువుగా మారడమే కాదు మెరుపులీను తుంది.
- కోడిగుడ్డులోని పసుపుసొనకు విటమిన్ ఇ, ఫాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, పొటాషి యం, జింక్ వంటి ఖనిజాలు ఎక్కువగా ఉండే బాదం నూనెను రెండు చెంచాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి బాగా ఆరనిచ్చి కడిగేయాలి. ఇది చర్మం ఏ వాతావరణంలోనైనా మృదువుగా ఉండేలా సంరక్షిస్తుంది.
- రెండు చెంచాల కలబంద గుజ్జుకు సమాన పరిమాణంలో తేనె, బాదంనూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి ఓ అరగంట ఆరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసుకుంటే చాలు.
- రెండు చెంచాల కొబ్బరి నూనెకు సమాన పరిమాణంలో తేనె కలిపి ముఖం, మెడకు మర్దన చేయాలి. ఓ అరగంట ఆగి నీటితో కడిగితే చాలు ముఖం తేమగా ఉంచుతుంది.
- అరటి పండును గుజ్జులా చేసి, రెండు చెంచాల తేనె కలిపి ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ❑

# అర్థం చేసుకుంటున్నారా..



భార్యా భర్తల మధ్య అనుబంధం గట్టి పడాలంటే అందు కోసం ఇద్దరూ కృషి చేయాలి. దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ.. ముందుకెళితేనే అనుబంధం పెరుగుతుంది. అప్పుడే అది నూరేళ్ల బంధమవుతుంది. ఇందుకోసం నిపుణులు కొన్ని సూచనలు, సలహాలు చెబుతున్నారు.

పెళ్లైన కొత్తలో ఒకరంటే మరొకరు ప్రేమగా ఉంటారు. ఎదుటివారికిష్టమైనవాటిని అందించడానికి నిత్యం సిద్ధమంటారు. అది కొంతకాలం మాత్రమే కొన సాగుతుంది. ఈ సమయంలోనే ఈ బంధాన్ని శాశ్వతంగా మార్చుకోలేకపోతే వారి మధ్య అనుబంధం బీటలువారే ప్రమాదం ఉంది. కొందరు దూరంగా జరిగితే, మరికొం దరు సర్దుకుంటూ అసంతృప్తి తోనే కాలాన్ని నెట్టు కొస్తారు. ఇలాకాకుండా ఉండాలంటే వైవాహికబంధం మొదట్లోనే ఎదుటివారిని అర్థం చేసుకోవ దానికి ప్రయత్నించాలి. వారు మాట్లాడేటప్పుడు మంచి శ్రోతగా మారి వారి మనసును చదవాలి. సమయం ఉన్నప్పుడల్లా ఇరువురూ కలిసి ఇష్టమైన ప్రాంతాలకు తిరిగిరావడం, ఎదుటివారి అభిరుచులను గౌరవించడం, వారి బలం, బలహీనతలు అడిగి తెలుసుకొనే దానికి తగినట్లుగా ప్రవర్తించడం చేయాలి. ఇవన్నీ ఇరువురి మనసును పెనవేసుకునేలా చేసి, శాశ్వతమైన స్నేహబంధంతోపి ముడివేస్తాయి.

**నిర్లక్ష్యం వద్దు..** పెళ్లైన కొన్ని రోజులకే ఎవరిపనుల్లో వారు మునిగిపోయి ఎదుటివారిని నిర్లక్ష్యం చేయకూడదు. తమకంటూ ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించుకోవడం మరవకూడదు. మీకోసం మీరుగా అన్నట్లుగా ఆ విలువైన సమయాన్ని వినియోగించుకోవాలి. భాగస్వామి మనసుకు నచ్చిన చిన్నచిన్న కానుకలు అందించడం, పారదర్శకంగా ఉండటం వంటివి చేయాలి. ఇవన్నీ ఎదుటివారి మనసులో మన మనిషి అనే భరోసాను కల్పిస్తాయి. ఇది ఇద్దరి మధ్య మానసిక బంధాన్ని పెంచుతుంది. తన తర్వాతే మిగతావారు అనే భావన భాగస్వామికి కల్పిస్తే చాలు. జీవితమంతా అవతలివారరు మీకు నీడలా మారి కలకాలం మీతో కలిసి ఉండటానికి ఇష్టపడతారు.

**కోపంతో... ఏదైనా** సందర్భంలో కోపం వచ్చినా ఎదుటివారిపై ప్రదర్శించ కుండా కొన్ని క్షణాలు సమన్వయం పాటించాలి. ఆవేశంలో మాట్లాడే మాటలు ఎదుటివారిని బాధించొచ్చు. తిరిగి వాటిని వెనక్కి తీసుకోలేం. కొంతసేపు ఒంటరిగా ఉండి జరిగినదాన్ని మరోసారి ఆలోచించుకుంటే కోపం తగ్గే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత దాని గురించి ఇరువురూ కూర్చొని మాట్లాడుకుంటే, సమస్యకు పరిష్కారం దొరకొచ్చు. అలా ఒకరిపై మరొకరికి ప్రేమ తగ్గకుండా కాపాడుకోవచ్చు. ఎప్పుడూ ఒకే వైపు నుంచి కాకుండా ఎదుటివారి కోణం నుంచి కూడా ఆలోచించి అర్థం చేసుకుంటే ఎంతటి పెద్ద సమస్య నైనాన దాటి ముందడుగు వేయొచ్చు. ❑

# అప్పటికప్పుడు చక్కటి నిగారింపు



అప్పటికప్పుడు.. చక్కని నిగారింపు!

శీతాకాలం సుఖం త్వరగా పొడిబారి పోతుంది. తేమను కోల్పోయి నిర్జీవంగా కనిపిస్తుంది. ఇంట్లో దొరికే పదార్థాలతోనే మృదువుగా, అందమైన చర్మాన్ని సొంతం చేసుకోలంటే .. .


- రెండు చెంచాల సెనగపిండిలో చెంచా పెరుగు, అర చెంచా నిమ్మరసంవేసి కలపాలి ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల అప్పటికప్పుడు మెరిసే చర్మం మీ సొంతమవు తుంది.
- కొంచెం గంధం పొడిలో రెండు చెంచాల రోజ్ వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా చేయడంవల్ల చర్మం నిగారింపు తోపాటు మృదువుగానూ మారుతుంది
- చెంచా అరటిపండు గుజ్జులో అరచెంచాతేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చర్మం జిడ్డుగా కాకుండా మృదువుగా మెరుస్తుంది.
- నాలుగైదు బాదం పప్పులను మెత్తని పొడిలా చేసుకోవాలి. ఇందులో సరిపడా పాలు పోసి పేస్టులా చేసుకోఆలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి సరిపడా తేమఅంది సహజ నిగా రింపు వస్తుంది. గులు దరిచేరకుండా పట్టు చీరలకు చిల్లులు పడకుండా ఉండాలి. ❑


## చెలి చిట్కా



పకోడీలు మెత్తగా వస్తున్నాయా? సెనగపిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి. ❑

# గోరింటాకు బ్లౌజు డిజైన్స్








అరచేత గోరింటను చూసి అమ్మాయిలు మురిసిపోవడం మనకు తెలిసిందే. ఇప్పుడు దాన్నే బ్లౌజు డిజైనుగా మార్చి ముచ్చటపడుతోంది ఈ తరం. అచ్చం రవికెను తలపించేలా వేసిన ఈ మెహెందీ ఆర్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. వాటిపై మీరూ ఓ లుక్కేయండి.







## అరటితో బ్రెడ్ కేక్



**కావలసిన పదార్థాలు :** (బాగా పండిన అరటి పండ్లు-4, బటర్-100 గ్రా.. గిలకొట్టిన గుడ్డు-1, పంచదార-140 గ్రా.. మైదా-225 గ్రా. బేకింగ్ పౌడర్- 2 టీ స్పూన్లు, వాల్‌నట్స్-85 గ్రా.. పాలు - 50 మి.లీ.

**తయారుచేసే విధానం :** ఓవెన్ 180 డిగ్రీ సెల్సియల్స్ దగ్గర ప్రీహీట్ చేసి పెట్టుకోవాలి. కేక్ పాత్ర లోపల వెన్న రాసి ఉంచుకోవాలి. ఒక పాత్రలో బటర్, పంచదార, గుడ్డు సొన, మైదా, బేకింగ్ పౌడర్ వేసి ఉండలు చుట్టకుండా కలపాలి. ఇప్పుడు మెదిపిన అరటిపండ్ల గుజ్జు, వాల్‌నట్స్ కూడా కలిపి ముద్ద చేసుకోవాలి. దీన్ని బటర్ రాసిన కేక్ టిన్‌లో నింపి ఓవెన్‌లో గంటసేపు ఉంచాలి. చల్లారిన తర్వాత స్లైస్‌లుగా కట్ చేసుకోవాలి. తినేముందు స్లైస్ పైన వెనిలా ఐస్‌క్రీం కొద్దిగా వేసుకుంటే మరింత రుచిగా ఉంటుంది.❑

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు



మనం ఒక పని విజయవంతంగా చేయాలంటే ఏముండా? కృషి, దీక్ష, పట్టుదల.. ఆగండాగండి.. దీని గురించి మీకు చాలా తెలుసన్న విషయం అర్థమైపోయింది.. వీటన్నింటితో పాటు ఇంకేముండా? ఏంటా అని ఆలోచిస్తున్నారా? అదేనండీ.. ఆరోగ్యం! మనం చాలాసార్లు, వింటూనే ఉంటాం కదా.. 'హెల్త్ ఈజ్ వెల్త్' అని ఎన్నున్నా ఆరోగ్యం బాగుండకపోతే ఏం చేస్తాం చెప్పాండి. ఆరోగ యంగా ఉంటేనే శరీరం, మనసు చేసే పనిపై దృష్టి సారించగలుగుతాయి. అందుకే ఉద్యోగం లేదా వ్యాపారంలో సక్సెస్ సాధించాలన్నా సంపూర్ణ ఆరోగ్యం తప్పనిసరి! అయితే మన దినచర్య ప్రణాళికాబద్ధంగా, నియమబద్ధంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. మరిలాంటి హెల్దీ లైఫ్‌స్టైల్ కోసం ఏం చేయాలి.

వివిధ రంగాల్లో అరుదైన విజయాలు నమోదు చేసిన విజేతలంతా పక్కా దినచర్యతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకున్నవాళ్లే.. అందుకే మనమై వాల్లను ఫాలో అయిపోదాం.. మన ఆరోగ్యాన్ని కాపాడుకొని కెరీర్‌లో విజయాన్ని సాధిద్దాం.



**సరిగ్గా తినండి....** మాకు తెలుసు, ఇల్లూ, ఆఫీసు రెండింటి బాధ్యతలూ మీ మీదున్నాయి. ఆ పనులన్నీ చేసేసరికే మీకు సమయం చాలదు. అలసిపోతారు. నిజమే.. అయితే భోజనం విషయంలో మాత్రం అశ్రద్ధ చేయకండి. ఏదో ఒకటి ఉంది కదా తినేద్దా' అనే పద్ధతి మానేయండి. ఆరోగ్యాన్ని పెంపొందించే ఆహార పదార్థాలకు ప్రాముఖ్యమివ్వండి. ఫాస్ట్‌ఫుడ్ తగ్గించి సలాడ్స్ ఎక్కువగా తీసుకోండి. తినే ఆహారమూ మితంగా ఉండేలా జాగ్రత్తపడాలి. రెగ్యులర్‌గా బరువు, బిపి, షుగర్ చెక్ చేసుకోండి.

**మార్పులు చేసుకోండి.** భోజనంలో పాటు మీ జీవనశైలిలో కూడా చిన్నపాటి మార్పులు తీసుకురండి.

అవేంటంటారా?

- ❖ టివి చూసే బదులు ఆ సమయాన్ని మీ కుటుంబంతో కలిసి గార్డెనింగ్‌లో గడపండి. దీనివల్ల ఒత్తిడితో పాటు శరీర బరువూ తుగ్గుతుంది.
- ❖ అలాగే ఆఫీసులో పై ఫ్లోర్‌కి వెళ్లడానికి మెట్లెక్కేసేయండి.
- ❖. మంచినీళ్ల బాటిల్ టేబుల్‌పైన పెట్టుకోవడం కాకుండా వాటర్‌ఫిల్టర్ దగ్గరికే వెళ్లి తాగిరండి. కనీసం అలాగైనా మధ్యమధ్యలో సీట్లోంచి లేచే అవకాశం ఉంటుంది.
- ❖ ఆఫీసులోనే లంచ్ చేయాల్సి వస్తే కొవ్వులు ఎక్కువగా ఉండే పదార్థాలను తగ్గించి, సలాడ్స్ ఎక్కువగా తీసుకోండి.
- ❖ ఇంట్లో వంటలోనూ కొద్దిపాటి మార్పులు చేయండి. నూనెల వాడకాన్ని తగ్గించడం, రోజూ డ్రైఫ్రూట్స్ తినడం లాంటివన్నమాట.

స్కిన్‌డ్ చికెన్ తీసుకోవడం మానేసి, స్కిన్‌లెస్‌గా తీసుకోవడం ప్రారంభిస్తే మన శరీరానికి దాని నుంచి అందే కొవ్వు శాతాన్ని గణనీయంగా తగ్గించొచ్చు.


**వ్యాయామం...** రోజూ ఉదయాన్నే లేచి కాసేపు వ్యాయామాలు చేయండి. ఎక్సర్‌సైజంటే తెగ కష్టపడిపోవాల్సిన అవసతరం లేదు. రోజూ ఓ అరగంట నడవడమో, యోగా లేదా చిన్న చిన్న వ్యాయామాలు చేయడమో చేస్తే సరిపోతుంది. టైం లేదంటూ సాకులు మాత్రం చెప్పొద్దు. దీనికోసం మీ దినచర్యలో కొద్దిపాటి మార్పులు చేసుకొని ఓ అరగంట సర్దుబాటు చేసుకుంటే సరిపోతుంది. వేరే పనులను త్వరగా పూర్తి చేయడమో.. అవసరం లేని పనులను ఆపేయడమో చేస్తే వ్యాయామానికీ సమయం కేటాయించొచ్చు.

**ద్రవ పదార్థాలు ముఖ్యం..** ఆఫీసులో పనుల ఒత్తిడి ఎంతుంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిఐన అవసరం లేదు. ఈ క్రమంలో ఒంట్లో నీటి శాతం తగ్గితే త్వరగా అలసిపోతారు. కాబట్టి రోజుకు సరిపడినంత మంచినీటిని తాగితే శరీరానికి మంచిది. బయటకు వెళ్లిన ప్రతిసారీ మంచినీళ్ల బాటిల్‌ను వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు. అలాగే ప్రతిరోజై కొబ్బరి నీళ్ల తాగండి. ప్రత్యేకించి ఈ వేసవిలో ఇవి ఎంతో అవసరం.



**హాయిగా నిద్రపోండి....** ఊపిరి సలపని పనులున్నాయని నిద్రపోయే సమయాన్ని కట్ చేస్తే ఎలా? రోజంతా పని చేసి అలసిపోయిన మీ శరీరానికి అప్పుడేగా విశ్రాంతి దొరికేది. కొందరికి ఆరుగంటలు నిద్ర సరిపోతే.. మరికొందరికి ఎనిమిది గంటల నిద్ర ఉండాల్సి ఒదే.. శరీరం అలుపును తీర్చుకోవడానికి ఎన్ని గంటలు సమయం పడుతుందో ఎవరికి వారికే అవగాహన ఉంటుంది. కాబట్టి అన్ని గంటలు తప్పనిసరిగా నిద్రపోవా ల్సి ఒదే. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం. నిద్రపోయే ముందు మీ ఒత్తిళ్లన్నీ మర్చిపోవాలంటే చక్కగా స్నానం చేసి, గోరువెచ్చని పాలు గాగిమంచి పుస్తకం చదువుతూ నిద్రలోకి జారుకోండి. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి.. కెరీర్‌లో విజయం సాధించడం ముఖ్యమే.. కానీ దానికోసం ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అలా చేస్తే మనం మన లక్ష్యానికి ఒక్కడుగు చేరువ కాగలమేమో కాని తిరిగి రెండడుగులు వెనక్కి వెళ్లాల్సి వస్తుంది. అందుకే ఇప్పు చెప్పుకొన్న జాగ్రత్తలన్నీ పాటించండి. . ❑

# పెళ్లయ్యాక బరువు పెరిగారా?



పెళ్లి నీళ్లు బాగా పడ్డాయ్' అమ్మాయికి పెళ్లయ్యాక కాస్త ఒళ్లు వస్తే వినపడే మాటే ఇది. వాళ్లు ఏ రకంగా అన్నా.. ఆడపిల్లలకి కాస్త చేదు మాటే. ఇందుకు మారిన ఆహార అలవాట్లతో పాటు కాస్త ఒత్తిడీ కారణమవు తుందట. ఈ చిట్కాలు పాటించి చూడండి. కొత్త జంట బంధువుల ఇళ్లకీ, సరదాగా బయటికీ వెళ్లడం.. చిరుతిళ్లు మామూలే. కాదనడానికి మొహ మాటం. వీటివల్ల బరువు పెరుగు తుం టుంది. ఇలాంటప్పుడు భోజన సమయం లో ఎక్కువ నీళ్లు, పండ్ల రసాలకు ప్రాధాన్య మివ్వండి. జ్యూస్‌ల్లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉన్నవాటిని తీసుకుంటే అనవసర కొవ్వు చేరదు.

- ఉదయాన్నే అల్పాహారం ఎక్కువగా తీసుకుంటే రోజంతా చలాకీగా ఉండొచ్చనేది చాలా మంది భావన. వాస్తవమే అయినా.. రాత్రి భోజనం ఎక్కువగా తీసుకుని మళ్లీ పొద్దుటా అలాప కొనసాగిస్తే బరువు పెరగడం సాధారణమే. కాబట్టి, డిన్నర్‌ను బట్టి బ్రేక్‌ఫాస్ట్‌ని ప్లాన్ చేసుకోవాలి. రాత్రి ఎక్కువ ఆహారం తీసుకుంటే ఉదయం చాలా తక్కువ తినాలి.

**కొత్త ప్రదేశం, ప్రయాణాలు..** కారణమేదైనా నిద్ర తగ్గుతుంది. ఇంకోవైపు అత్తగారింట మంచి పేరు తెచ్చు కోవాలనే ఆరాటం. వెరసి తెలియని ఒత్తిడి. ఇదీ బరువును పెంచేదే! కనీసం ఏడు గంటల నిద్రను తప్పక ప్లాన్ చేసుకోవాలి. అవసరమైతే మధ్యాహ్నం చిన్న కునుకు వేయండి.

- **కొత్తచోట** వ్యాయామం అంటే ఏమనుకుంటారో అన్న కంగారు సహజమే. కాబట్టి, వీలున్నప్పు డల్లా నాలుగడుగులు వేయండి. గదిలో ఉన్నప్పుడు సైడ్ స్ట్రెచ్‌లు ప్రయత్నించండి. ❑

# ఉమన్స్ ప్రీమియర్ లీగ్ వేలం తేదీ ఖరారు

## డిసెంబరు 9న రెండో సీజన్ వేలం

## ఇప్పటికే ఆటగాళ్ల జాబితా విడుదల

## ఐదు ఫ్రాంచైజీల వద్ద 60 మంది ప్లేయర్లు



**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉమన్స్ ప్రీమియర్ లీగ్-2024 కోసం ఆటగాళ్ల వేలానికి సంబంధించి తేదీలు ఖరారయ్యాయి. మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ వేలం డిసెంబరు 9వ తేదీన జరగనుంది. అదే సమయంలో ముంబై ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ వేలంలో చాలా మంది మహిళా క్రీడాకారులపై డబ్బుల వర్షం కురవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో సహా దాదాపు అన్ని జట్లూ ఈ వేలానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని జట్లు ఇప్పటికే తమ వద్ద ఉంచుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. చాలా మంది కీలక ప్లేయర్ల పేర్లను కూడా బహిర్గతం చేశాయి. టోర్నమెంట్‌లో పాల్గొన్న ఐదు ఫ్రాంచైజీలు మొత్తం 60 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. ఇందులో 21 మంది విదేశీ ఆటగాళ్లు కూడా ఉన్నారు. అయితే చాలా మంది కీలక ఆటగాళ్లను విడుదల చేయాలని జట్లు నిర్ణయించుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమంజోత్ కౌర్‌లను రిటైన్ చేసింది. కాగా, యూపీ వారియర్స్ అలిస్సా హీలీ, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్‌లను కొనసాగించాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు, అలిస్ పెర్రీ, హీథర నైట్, రేణుకా సింగ్‌లను బెంగుళూరు రిటైన్ చేసింది. అన్నా బెల్ నెదర్లాండ్‌ను విడుదల చేయాలని గుజరాత్ నిర్ణయం తీసుకుంది. కాగా ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అమంజోత్ కౌర్, అమేలియా కౌర్, ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్, హెలీ మాథ్యూస్, హుమైరా కాజీ, ఇసాబెల్లీ వాంగ్, జంటిమణి కలితా, నటాలీ స్కివర్, పూజా వస్త్రాకర్, ప్రియాంక బాలా, సైకా ఇషాక్, యాస్తికా భాటియా ఆటగాళ్లను అంటిపెట్టుకుంది. ఇదే సమయంలో ధారా గుజ్జర్, హీథర్ గ్రాహం, నీలం బిష్త్, సోనమ్ యాదవ్ ఆటగాళ్లను విడుదల చేసింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు సంబంధించి ఆశా శోభన, దిశా కస్సట్, ఎల్లీస్ ఫెర్రీ, హీథర్ నైట్, ఇంద్రాణి రాయ్, కనికా అహుజా, రేణుకా సింగ్, రీచా ఘోష్, శ్రీయాంక పాటిల్, స్మృతి మంధాన, సోఫీ డివైన్‌లను నిలబెట్టుకుంది.

అలాగే విడుదల చేసిన ఆటగాళ్లలో డేన్ వాన్ నీకెర్క్, ఎరిన్ బర్న్స్, కోమల్ జంజాద్, మేగాన్ షూట్, పూనమ్ ఖేమ్నార్, ప్రీతి బోస్, సహానీ పవార్‌లు ఉన్నారు. అదేవిధంగా యూపీ వారియర్స్‌లో అలిస్సా హీలీ, అంజలి సర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, లారెన్ బెల్, లక్ష్మీ యాదవ్, పార్శ్వి చోప్రా, రాజేశ్వరి గైక్వాడ్, ఎస్ యశశ్రీ, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్ క్రీడాకారులను నిలబెట్టుకోగా, దేవికా వైద్య, షబ్నిమ్ ఇస్మాయిల్, శివలీ షిండే, సిమ్రాన్ షేక్‌లను విడుదల చేసింది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌కు సంబంధించి అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమియా రోడ్రిగ్స్, జెస్ జోనాథన్, లారా హారిస్, మరిజన్ కాప్, మెగ్ లానింగ్, మిన్నుమణి, పూనమ్ యాదవ్, రాధా యాదవ్, షైఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తాన్యా భాటియా, టిటాస్ సాధులను అంటిపెట్టుకోగా, అపర్ణ మండల్, జసియా అక్తర్, తారా నోరిస్‌ను విడుదల చేసింది. మరో గుజరాత్ జెయింట్స్‌లో అంటిపెట్టుకున్న వారిలో అష్లే గార్డనర్, బెత్ మూనీ, దయాలన్ హేమ్‌లత, హార్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, స్నేహ్ రాణా, తనూజా కన్వర్ క్రీడాకారులు ఉండగా, అన్నా బెల్ సదర్లాండ్, అశ్వనీ కుమారి, జార్జియా వేర్‌హామ్, హర్లీ గాలా, కిమ్ గార్త్, మాన్సీ జోషి, మోనికా పటేల్, పరునికా సిసోడియా, సబ్బినేని మేఘన, సోఫియా డంక్లీ, సుష్మా వర్మ ఆటగాళ్లను విడుదల చేసింది.



## చైనా మాస్టర్స్‌లో దుమ్ము రేపుతున్న

# సాత్విక్-చిరాగ్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** చైనాలో జరగుతున్న మాస్టర్స్ సూపర్ 750 బాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిల జోడీ అదరగొడుతోంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్వక్ జోడీ 21-15, 22-20 తేడాతో చైనాకు చెందిన హీ జి టింగ్-రెన్ జియాంగ్యూ జోడీని చిత్తు చేసింది. ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ద్వయం 50 నిముషాల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించింది. తొలి గేమ్‌లో హవా మొత్తం సాత్విక్, చిరాగ్ జోడీదే కావడం విశేషం మొదటి నుండి చైనా జోడీని నిలువరిస్తూ లీడ్ కొనసాగించగా, అదే జోరుతో అలవోకగా తొలి గేమును సాధించింది. అయితే రెండో గేమ్‌ను మాత్రం సొంతం చేసుకునేందుకు తీవ్రంగ కష్టపడాల్సి వచ్చింది. పాయింట్ల కోసం నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో ఒక దశలో భారత్ జోడీ 6-10 తేడాతో వెనకబడింది. అనంతరం అప్రమత్తం కావడంతో పంజుకుని సాత్విక్, చిరాగ్ ఒక్కో పాయింట్ నెగ్గుతూ 13-13 స్కోరును సమం చేశారు. ఆ తర్వాత కూడా పోరు ఇరు జట్ల మధ్య హోరా హోరీగా సాగడంతో మ్యాచ్ ఆద్యాంతం ఉత్కంఠభరిత వాతావరణంలో సాగింది. ఈ క్రమంలో 20-20తో పోరు సమమైన తర్వాత భారత్ జోడీ వరుసగా రెండు పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను దక్కించుకుని ఫైనల్‌కు చేరుకుంది. కాగీ ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ద్వయం పలు టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించింది. బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, ఇండోనేషియా సూపర్ 1000, కొరియా 500, స్విస్ సూపర్ 300 టైటిళ్లతో పాటు, ఈ మధ్యే 19వ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకాన్ని కొల్లగొట్టింది. చైనీస్ మాస్టర్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోరు కొనసాగిస్తున్నారు.



# రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ!

## కీలక ప్లేయర్లకు ముంబై గుడ్‌బై

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలానికి ముందుగా ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో భారీ ధరకు కొనుగోలు చేసిన కొంత మంది ఆటగాళ్లకు ఉద్వాసన పలికేందుకు ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ క్రమంలో రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ తగిలే అవకాశం కనిపిస్తోంది. అటు హార్దిక్ పాండ్యా ట్రేడ్ కూడా సమస్యలు ఎదురుకానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మినీ వేలం డిసెంబరు 19న దుబాయ్ వేదికగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ ఫ్రాంచైజ్‌లు పలువురు ప్లేయర్లకు ఉద్వాసన చెప్పనున్నాయి. ఇక ముంబై కీలక బౌలర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి ఫామ్ సాధించడంతో అటు రాజస్థాన్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్‌ను ట్రేడ్‌లో దక్కించుకోవాలని చూస్తోంది. అదే విధంగా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కూడా తిరిగి జట్టులోకి చేర్చుకోవాలని ముంబై చూస్తోంది. ఫ్రాంచెజ్ నుండి క్రిస్ జోర్డాన్, పీయూష్ చావ్లా, సందీప్ వారియర్, రిలే మెరెడిత్‌లను సైతం విడుదల చేయనుంది. గత సీజన్‌లో 17.5 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌తో పాటు, దాదాపుగా 8 కోట్ల రూపాయలు వెచ్చింది జట్టులోకి తీసుకున్న జోఫ్రా ఆర్చర్‌ను సైతం విడుదల చేయాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సీజన్‌లో గ్రీన్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనపరచ లేదు. అలాగే ఆర్చర్ కూడా కేవలం 5 మ్యాచ్‌లు ఆడి 2 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో వీరిని విడిచి పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేందుకు ముంబై ఇండియన్స్ సిద్ధమైంది.

## టెన్నిస్ ఫైనల్లో హైదరాబాద్ అమ్మాయి రష్మిక



**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరా బాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్లోకి ప్రవేశించింది. బెంగుళూరులో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలో సెమీ ఫైనల్లో రష్మిక 6-2, 6-1 స్కోరుతో థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ లన్‌లనా తరారుడీపై విజయం సాధించింది. 57 నిముషాల పాటు సాగిన పోరులో ఆద్యాంతం రష్మిక ఆధిపత్యం కొనసాగింది. తరారుడీ ఒక ఏస్ కొట్టిన ఐదు డబుల్ ఫాల్ట్‌లతో ఓటమిని అహ్వానించింది మరో భారత క్రీడాకారణి జీల్ దేశాయ్ కూడా ఫైనల్లోకి అడుగు పెట్టింది. హోరా హోరీగా సాగిన ఈ సెమీస్‌లో జీల్ 3-6, 6-4, 7-5 స్కోరుతో భారత్‌కే చెందిన మూడో సీడ్ రుతుజ భోసలేను ఓడించింది. 2 గంటల 31 నిముషాల పాటు పోటా పోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను కోల్పోయినా పట్టుదలగా ఆడిన జీల్ విజేతగా నిలిచింది. రుతుజ 2 ఏస్‌లు కొట్టగా, జీల్ ఒక ఏఎస్ సంధించింది. జీల్ 7 డబుల్ ఫాల్ట్‌లతో పోలిస్తే 10 డబుల్ ఫాల్ట్‌లు చేసిన రుతుజ ఓటమిపాలైంది.

# యుపిఐ ఐడి వాడకపోతే డీయాక్టివేట్ అయినట్లే..

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఈ కాలంలో ఏ చిన్న అవసరానికైనా చేతిలో మొబైల్ ఫోన్, అందులో ఏదైనా యుపిఐ యాప్ ఉంటే సరిపోతుంది. చివరకు చెప్పులు కుట్టి జీవనం సాగించే అతి సామాన్యులు కూడా క్యూఆర్ కోడ్ పెట్టుకుని యుపిఐ ద్వారా తామందించిన సేవలకు డబ్బులు తీసుకుంటున్నారు. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేసి సామాన్యుల ముంగిటకు తీసుకొచ్చి విప్లవం సృష్టించిన యుపిఐ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. చాలా మంది తమ ఫోన్లలో యుపిఐ ద్వారా సేవలందించే పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని విని యోగిస్తున్నారు. కొందరు ఫోన్‌పే, మరి కొందరు పేటిఎం లేదంటే గూగుల్ పే ఇలా తమకు నచ్చిన యాప్ ద్వారా సేవలు పొందుతున్నారు. అందిస్తున్నారు. కొందరైతే రెండు, మూడు యాప్‌లను కూడా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కొక్కరు అనేక యుపిఐ ఐడీలను కలిగి ఉన్నారు. వాటిలో కొన్నింటిని తరచుగా వినియోగిస్తున్నప్పటికీ, మరికొన్నిం టిని నెలల తరబడి వినియోగించకుండా వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యుపిఐ ఐడి వినియోగంపై 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పిసిఐ) తాజాగా కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. డిసెంబర్ 31 నుంచి పలు యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాల్సిందిగా ఈ సంస్థ గూగుల్ పే, పేటిఎం, ఫోన్‌పే సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. అంటే డిసెంబర్ 31నాటికి ఏ వ్యక్తులైనా తమ యుపిఐ ఐడి ద్వారా యేడాది కాలంగా ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, అలాంటి ఐడీలను సంబంధిత సంస్థలు డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. టెలికం సంస్థలకు 'టెలిక రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' (ట్రాయ్), బ్యాంకింగ్ సంస్థలకు ఆర్‌బిఐ వంటి రెగ్యులేటరీ సంస్థల మాదిరిగానే యుపిఐ సేవలు అందించే సంస్థలకు ఎన్‌పిసిఐ వ్యవహరిస్తుంది. ఈ సంస్థ ఇచ్చే మార్గదర్శకాల ప్రకారమే సంబంధిత యుపిఐ సేవలందించే సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. యేడాదికి పైగా వినియోగంలో లేని యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాలన్న నిర్ణయం వెనుక ప్రధాన కారణం సైబర్ నేరాలను నియంత్రించడమేనని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యుపిఐ ఐడీల ద్వారా ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత ఆర్థిక లావాదేవీలు, కుంభకోణాలు జరుగుతున్నాయని గుర్తించి, వాటిని అడ్డుకట్ట వేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యుపిఐ లావాదేవీలు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్ ఆధారంగా జరుగుతున్నాయన్న విషయం విది తమే. అయితే చాలా సందర్భాల్లో వినియోగదారులు తాము గతంలో సృష్టించిన యుపిఐ ఐడీలను క్లోజ్ లేదా డీయాక్టివేట్ చేయ కుండా కొత్తఐడీలు సృష్టిస్తున్నారని ఎన్‌పిసిఐ గుర్తించింది. మొబైల్ నంబర్ మార్చినప్పుడు పాత మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాలు -యుపిఐ ఐడీలతో డీలింక్ చేయడం లేదు, అలాంటి సందర్భంలో ఆ మొబైల్ నంబర్ మరొకరికి అలాట్ చేసినప్పుడు గతంలో సృష్టించిన యుపిఐ ఐడీల ద్వారా బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేసేందుకు ఆస్కారం కలుగుతోంది. వినియోగంలో లేని యుపిఐ ఐడీలను డీయా క్టివేట్ చేయ డం ద్వారా ఈ తరహా నేరాలకు బ్రేక్ వేయవచ్చుని భావిస్తోంది. ఎన్‌పిసిఐ జారీ చేసిన తాజా మార్గ దర్శకాలు కేవలం యుపిఐ సేవలు అందించే థర్డ్ పార్టీ యాప్‌లకే పరిమితం కాలేదు. బ్యాంకింగ్ సేవలతో పాటు యుపిఐ సేవలు అందిస్తున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులకు కూడా వర్తి స్తాయి. మొత్తంగా యుపిఐ విధానాన్ని ఉపయోగించి సేవలు అం దించే అన్నిరకాల యాప్‌లకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. తద్వారా డీయాక్టివేట్ అయిన యుపిఐ ఐడీల ద్వారా సంబంధిత బ్యాంకు ఖాతాలకు నిధులు పంపడం కూడా సాధ్య పడదు. అంటే ఇన్‌వార్డ్ లావా దేవీలు కుదరవు.





# ఇన్వెస్టర్లపై డీప్‌ఫేక్ మోసాల పంజా..

**ముంబై, నవంబరు 26:** డీప్‌ఫేక్‌ల సృష్టి పెద్ద సమస్యగా మారింది. సైబర్ మోసగాళ్లు వీటిని వినియోగించి ఫేక్ ఇమేజెస్, వాయిస్, విడియోలను తయారు చేస్తున్నారు. ఇవి కొందరికి ఆర్థిక పరమైన, వ్యక్తిగత, వృత్తిపరమైన నష్టాలను కలిగిస్తున్న విషయాలు రోజూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వీటిని కేంద్రం కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. కొందరు బాధితులు ఇటువంటి మోసాలకు బలై పోతున్నారు. నవంబరు 22న దేశంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెరోధా, ఒక కస్టమర్ రూ.1.80 లక్షల స్కామ్‌ను త్రుటిలో తప్పించుకున్న సంఘటనను నివేదించింది. డీప్‌ఫేక్‌లను సృష్టించే యాప్స్ విపరీతంగా అందుబాటులోకి రావడంతో ఇలాంటి మోసపూరిత దాడులు పెరుగుతున్నాయని కంపెనీ సిఇఒ నితిన్ కామత్ హెచ్చరించారు. 2019లో బ్రిటీష్ ఎనర్జీ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగి కంపెనీ సిఇఒ డీప్‌ఫేస్ వాయిస్ కారణంగా రూ.20 కోట్లకు పైగా మోసానికి గురయ్యాడు. ఇక 2020లో హాంకాంగ్‌లో ఉన్న ఒక బ్యాంకు మేనేజర్ అత్యంత నమ్మదగిన డీప్‌ఫేక్ కాల్ కారణంగా రూ.288.7 కోట్లు కోల్పోవడం పెద్ద దుమారం సృష్టించింది. ఈ లెక్కన ప్రస్తుత కాలంలో ప్రజలు చూస్తున్నది, వింటున్నది, చదువుతున్నది అంతా 100శాతం నిజం అనడానికి అస్సలు ఆస్కారం లేదు. ఈ సంవత్సరం ప్రారంభం మే నెలలో పెంటగాన్ వద్ద జరిగిన పేలుడుకు సంబంధించిన డీప్‌ఫేక్ చిత్రం వైరల్‌గా మారడంతో అక్కడి స్టాక్ మార్కెట్లు పతనమైన విషయం విదితమే. దీనికి తోడు స్కామర్లు ఇప్పుడు స్టాక్ ట్రేడింగ్‌కి సంబంధించిన లాభనష్టాలు, లెడ్జర్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రిపోర్టులను క్లోన్ యాప్స్ ద్వారా నకిలీలనుతయారు చేస్తున్నారు. వీటిని వినియోగించి విడియోలు చేసి వైరల్ చేస్తున్నారు. వీరి మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్ముతున్న కొందరు నష్టాల పాలవుతున్నారు. అందుకే స్టాక్ అడ్వైజరీ మోసాలకు ఏఐ మరింత సహాయకారిగా నిలుస్తోందని, ఇన్వెస్టర్లు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులన్నారు.



# గోల్డ్‌లోన్స్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌కు రెండోస్థానం



**న్యూఢిల్లీ, నవంబరు 26:** బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ దేశంలో రెండో అతిపెద్ద బంగారం రుణాల కంపెనీగా అవతరించింది. మణప్పురం ఫైనాన్స్‌ను మూడో స్థానానికి నెట్టేసింది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ నిర్వహణలోని బంగారం రుణాల పోర్ట్‌ఫోలియో సెప్టెంబర్ చివరికి రూ.23,690 కోట్లను అధిగమించింది. మణప్పురం ఫైనాన్స్ నిర్వహణలో బంగారం రుణాలు రూ.20,809 కోట్లుగానే ఉన్నాయి. ఆస్తుల నిర్వహణ పరంగా బంగారం రుణాల విభాగంలో రెండో అతిపెద్ద సంస్థగా ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లు బంగారం రుణాల హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు. బంగారం రుణాల మార్కెట్లో రూ.66,089కోట్ల నిర్వహణ ఆస్తులతో ముత్తూట్ ఫైనాన్స్ మొదటి స్థానంలో ఉంది. 18.6 లక్షల మంది కస్టమర్లు ఉన్నారు. ఇందులో 70 శాతం మంది కస్టమర్లు మళ్లీ మళ్లీ మా సేవలను వినియోగించుకునే వారే. దీంతో ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదు అని కూడా ఆయనఅన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో బంగారంరుణాల పోర్ట్‌ఫోలియో 25-27 శాతం వృద్ధి చెందుతుందని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ భావిస్తోంది.

## వాణిజ్యం

# మూడు బ్యాంకులపై ఆర్‌బిఐ కొరడా




**ముంబై, నవంబరు 26:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు బ్యాంకులపై కొరడా ఝుళిపించింది. మార్గదర్శకాలను ఉల్లంఘించాయనే కారణాలతో కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల విషయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ రూపొందించిన నియమాలను అనుసరించకపోవడం వల్ల పెనాల్టీ విధించినట్లు వివరించింది. సిటిబ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు. వేర్వేరు కారణాలతో ఈ మూడు బ్యాంకులకు వాత పెట్టింది ఆర్‌టిబి. 10.34 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. అత్యధిక జరిమానాను సిటీ బ్యాంక్ ఎదుర్కొంది. అయిదు కోట్ల రూపాయల పెనాల్టీని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ స్కీమ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్‌పై బ్యాంకింగ్ రెగ్యులేటరీ ప్రవర్తనా నియమావళికి గైడ్‌లైన్స్‌ను పాటించకపోవడం వల్ల సిటీబ్యాంకుపై చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. బ్యాంకు ఆఫ్ బరోడాపై విధించిన జరిమానా మొత్తం 4.34 కోట్ల రూపాయలు. కొన్ని నిర్దుష్ట ప్రాజెక్టులకు మంజూరు చేయడానికి ఆర్‌బిఐ అందుబాటులోకి తీసుకొచ్చిన రుణాలకు బదులుగా టర్మ్ లోన్‌ను మంజూరు చేయడం, పెనాల్టీకి దారి తీసింది. నిర్దేశిత గడువులోగా సీనియర్ సిటిజన్ కేటగిరీ కింద కొన్ని డిపాజిట్లపై వడ్డీ రేటును బ్యాంకు ఆఫ్ బరోడా చెల్లించకపోవడం పట్ల ఆర్‌బిఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుపై కోటిరూపాయల జరిమానా పడింది. రెండు కార్పొరేట్ సంస్థలకు టర్మ్ లోన్‌లను పొడిగించే సమయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిబంధనలను ఐఒబి ఉల్లంఘించిం ది. నిర్దుష్ట ప్రాజెక్టుల కోసం అంచనా వ్యయం కంటే అధికంగా రుణాలను మంజూరు చేసిన కారణంగా పెనాల్టీవిధించినట్లు ఆర్‌బిఐతెలిపింది.

# మార్కెట్లో డిమాండ్ ఉన్న జాబ్స్ ఇవే!

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియామకాలు అంతంత మాత్రంగానే ఉంటున్నప్పటికీ కొన్ని విభాగాల్లో నిపుణులకు మాత్రం డిమాండ్ మెరుగ్గానే ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇఆర్‌పి (ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్), ఆటోమోటివ్ డిజైన్, టెస్టింగ్, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో నైపుణ్యాలు ఉన్నవారికి డిమాండ్ నెలకొన్నట్లు బిజినెస్ సొల్యూషన్స్ సేవల సంస్థ ఒక నివేదికలో వెల్లడించింది. 'ఈ మధ్య కాలంలో తొలిసారిగా పెద్ద ఐటి సర్వీసుల కంపెనీల్లో సిబ్బంది సంఖ్య, గైడెన్స్ తగ్గింది. ఇది రాబోయే రోజుల్లో ఆచితూచి అడుగులు వేయాలని పరిశ్రమ సమిష్టిగా నిర్ణయించుకున్నట్లు సూచిస్తోంది. మళ్లీ పరిస్థితి మెరుగుపడే వరకు ఒకటి, రెండు త్రైమాసికాల పాటు ఈ అనిశ్చితి కొనసాగుతుందని భావిస్తున్నాం' అని తెలిపింది. కంపెనీలు తమ వ్యాపార విస్తరణ నిర్వహణ విధానాలను మార్చుకుంటున్నాయని, వచ్చే రెండేళ్లలో కృత్రిమ మేథపై ఇన్వెస్ట్ చేయాలని 85శాతానికిపైగా భారతీయ సంస్థలు భావిస్తున్నాయని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంపై ఇన్వెస్ట్ చేసే వారికి అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జిసిసి) వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందుతోందని, జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో దేశీయ ఐటి రంగానికి మరిన్ని కొత్త సాంకేతికతలు తోడయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. క్వెస్ ఐటి స్టాఫింగ్ తమ కార్యకలాపాల్లో భాగంగా గమనించిన డిమాండ్, సరఫరా గణాంకాల ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇఆర్‌పి, ఆటోమోటివ్ డిజైన్, టెస్టింగ్, డెవలప్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్ అనే 5 నైపుణ్యాలకు నియామకాలకు సంబంధించిన మొత్తం డిమాండ్‌లో 65శాతం వాటా ఉంది. వీటితో పాటు జెన్‌ఎఐ, డేటా సైన్స్, క్లౌడ్, ఆటోమోటివ్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్కింగ్ స్పెషలై జేషన్ మొదలైన నైపుణ్యాలు ఉన్న వారికి కూడా డిమాండ్ నెలకొంది. టెక్నాలజీ హబ్‌గా పేరొందిన బెంగళూరును దాటి ఐటి రంగం ఇతర ప్రాంతాలకు వేగంగా విస్తరిస్తోంది. వర్ధమాన టెక్ హబ్‌లైన హైదరాబాద్‌తో పాటు పుణె, ముంబై, చెన్నై, ఎన్‌సిఆర్ కూడా గణనీయంగా ఎదుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో టెక్నాలజీ సంబంధ పరిశ్రమలు వృద్ధి చెందుతుండడం, దేశ విదేశాలకు చెందిన దిగ్గజ సంస్థలు కార్యకలాపాలు సాగిస్తుండడం మొదలైన అంశాలు ఇందుకు దోహదపడుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.